# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 27 ❖ Issue - 7 ❖ March 2020



# We congratulate

# TANA

**on it's**

**Successful completion of**

# $22^{nd}$ National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.





ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


Volume-27 Issue-7
March 2020


*


*Editor*
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

*Associate Editors*
**Naveen Vasireddy** (India)
Email: kathanaveen@gmail.com

**Ravi Potluri** (USA)
ravicpotluri@gmail.com


*


The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.





*President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; president@tana.org

*Executive Vice President*
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; evp@tana.org

*Secretary*
**Ravi Potluri**
(267) 252-2496; secretary@tana.org

*Treasurer*
**Sateesh Vemuri**
(925) 989-4536; treasurer@tana.org

*Joint Secretary*
**Ashok Babu Kolla**
(270) 293-0003

*Joint Treasurer*
**Venkat Koganti**
(848) 203-2118

*Community Services Coordinator*
**Malli Vemana**
(646) 824-3349

*Cultural Services Coordinator*
**Sunil Pantra**
(248) 469-2349

*Women Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655

*International Coordinator*
**Lakshmi Devineni**
(732) 822-2493

*Sports Coordinator*
**Lokesh Naidu Konidala**
(469) 585-9064

*Councilor-at-large*
**Vinay Kumar Maddineni**
(917) 685-4383

*Chairman, Board of Directors*
**Harish Koya**
(203) 521-6945

*Chairman, Foundation*
**Niranjan Srungavarapu**
(248) 342-6872

*Immediate Past President*
**Satish Vemana**
(703) 731-8367

*Regional Coordinators*
**Suresh Kakarla**
Appalachian - (919) 370-0136
**Anil. C. Uppalapati**
Capital
**Sambaiah Dodda**
DFW
**Satish Chundru**
Mid-Atlantic - (717) 418-8324
**Vijay Krishna Chilmakur**
Midwest
**Koteswara Rao Kandukuri**
New England; (508) 287-5283
**Raja Kasukurthi**
New Jersey; (201) 270-8648
**Sumanth Ramsetti**
New York; (917) 399-0459
**Kiran Duggirala**
North; (732) 781-8102
**Saivinodh Thotakura**
North Central; (502) 418-2979
**Devendra R Lavu**
North West; (503) 780-7318
**Rajanikanth Kakarla**
Northern CA; (510) 509-8748
**Srinivasa R. Yalavarthi**
Ohio Valley; (732) 983-7841
**Naveen Kalagara**
Rocky Mountains; (480) 652-4455
**Sridhar Talluri**
South Central
**Kiran Gogineni**
South East; (347) 307-4457
**Murali Talluri**
South West; (512) 917-8686
**Suresh C. Kandepu**
Southern CA; (714) 623-9852





**23rd TANA Conference**
30





**TANA Help Line**
23



**తానా మహిళా దినోత్సవ వేడుకలు**
32

**Distribution of ASU Machines by TANA**
40



**TANA Mid-Atlantic Sankranthi Celebrations**
36




## ఇంకా...


Editorial ... 05
President Message ... 07
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
Wishes to TANA Members ... 13
Corona Virus Instructions ... 24
కరోనా వైరస్ - తీసుకోవాల్సిన జాగ్రత్తలు ... 26
Digital Health Event ... 42
TANA-NW Portland Shelter Cooking ... 44
TANA CPR & AED Training Workshop... 45

కథ
ఇల్లలకగానే...
- పి. సత్యవతి ... 46
కాబోయే కథకులకు పనికొచ్చే చిట్కాలు
- ఆరుద్ర ... 52
కథ
ఆ గదిలోనే...
- శ్రీమతి యు. సత్యబాల సుశీలాదేవి ... 58
కొసరి పాటల కొసరాజు
- చంద్రహాస్ ... 60
Matrimonials



# సంపాదకీయం

యావత్తు ప్రపంచం ఒక్కసారిగా ఉలిక్కిపడిన కాలం ఇది.

ఆపదలూ, విపత్తులూ చెప్పి రావు.

వచ్చాక మనమెంత బలహీనులమో ఎత్తి చూపి, కొత్త పాఠాలు నేర్పుతాయి.

నాలుగు నెలల క్రితం 'కరోనా' ఒక దేశం బాధ. ఇప్పుడు ప్రపంచానిది.

ఆరోగ్య సూత్రాలు, పరిశుభ్రత, జాగ్రత్తలూ పాటించాల్సిన తరుణం.

మనం మనకోసమే కాదు, పక్కవారి కోసం కూడా జీవిస్తున్నామని గ్రహించాల్సిన సమయం.

నిర్లక్ష్యానికి తావు లేదు.

కరోనా సోకకుండా జాగ్రత్తలు పాటించండి.

ఈ విపత్తు నుండి త్వరలోనే అందరూ బయటపడాలని ఆశిస్తూ...

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ అందరికీ ఉగాది శుభాకాంక్షలు!

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం



**JAYASEKHAR TALLURI**
*President*

## కరుణలేని 'కరోనా'ను కట్టడి చేయడానికి నడుం కట్టండి!!

వందల దేశాలను వణికిస్తున్న మహా రక్కసి కరోనా...
వేలమందిని పొట్టన పెట్టుకున్న మహమ్మారి కరోనా...

యావత్ ప్రపంచం కరోనా వైరస్ కోరల్లో చిక్కుకున్న ఈ తరుణంలో... అనేక దేశాల ఆర్థికవ్యవస్థలు పతనావస్థకు చేరుకొని, ఆత్మస్థైర్యాన్ని కోల్పోతున్న ఈ సమయంలో... అకుంఠితమైన దీక్షపూని మొత్తం మానవజాతి మహా యుద్ధానికి సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైంది.

కరుడుగట్టిన కరోనా భూతాన్ని భస్థాపితం చేయటానికి మన భుజబలంతో కాక బుద్ధిబలంతో అలుపెరుగని పోరాటం చేయడం తప్ప మరోమార్గం లేదు.

మానవజాతి మహాయాత్రలో ఎన్నో సంక్షోభాలను, ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నవనాగరికునిగా నిలబడ్డ చరిత్ర మనిషికి ఉంది. అయితే ఈసారి పరిస్థితి వేరు. జాతి, మత, దేశ, భాషాభేదాలు లేకుండా ప్రపంచాన్ని పెను సంక్షోభంలోకి నెట్టేసిన ఈ కరోనా మహమ్మారిని తక్కువ అంచనా వేయడం సరికాదు.

'ఆత్మరక్షణ' 'ఆరోగ్యక్రమశిక్షణ'- ఇవి రెండే మన ప్రస్తుత ఆయుధాలు. శత్రువు మనకన్నా కొన్ని వేల రెట్లు శక్తివంతమైనప్పుడు ఆత్మరక్షణ అసలైన యుద్ధ వ్యూహం.

కరోనా పై యుద్ధంలో ఆత్మరక్షణే ప్రధాన ఆయుధం... ప్రథమ ఆయుధం... అదే మనల్ని రక్షించగలిగిన ప్రబల ఆయుధం. మనల్ని మనం రక్షించుకోవడమే ఈ శత్రువు పై మన తిరుగులేని గెలుపు అవుతుంది. మనిషి ప్రాణం అత్యంత విలువైనది. అది ఎవరికీ తెలియని కొత్త విషయం కాదు. కానీ అది మనసులో ఉంచుకొని ప్రవర్తించడం కీలకంగా గుర్తుంచుకోవడం అతి ముఖ్యమైన విషయం.

ఒక పదిరోజులపాటు మనం బయటికి వెళ్లకపోతే పెద్ద నష్టాలు జరిగిపోవు. మనం బయటికి వెళ్లి పని చేయకపోతే ఏదో పెద్ద గొప్ప ఉత్పాతాలు జరిగిపోతాయని అనుకోవటం వివేకం కాదు.

అత్యుత్సాహం, నిర్లక్ష్యభావంతో బయట తిరగటం... ఫంక్షన్లు, సంబరాలు, సామూహిక పార్టీలు అని సమూహంతో కలిసి విజ్ఞతలు మరచి చేసిన పొరపాట్ల వల్లే అనేక దేశాల్లో చెప్పటానికి వీలులేనంత కష్టం కలిగింది... ప్రాణ నష్టం జరిగింది... జరుగుతూనే ఉంది.

మనకు కరోనా లక్షణాలు ఉంటే మన సొంతవారికి ఆ వ్యాధి రాకుండా ఎంత జాగ్రత్తపడతామో బయటవారికి కూడా అది రాకుండా ఉండేందుకు మనం అంతే జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యాధి లక్షణాలు ఉన్నాయని తెలిసి



## President's Message

కూడా జన సమూహంలో తిరగటం మూర్ఖత్వం... రాక్షసత్వం కాక మరేమిటి? ఒక వ్యక్తి చేసే చిన్ని పొరపాటు వలన ఎన్ని ప్రాణాలు ప్రమాదంలో పడతాయో గుర్తించాలి.

అలాగే ఈ విషయంలో డాక్టర్లు, పెద్దలు, ప్రభుత్వాలు చెప్పే ఆత్మరక్షణ చర్యలు పాటిస్తూ సమూహాలకు దూరంగా ఉంటూ సాధ్యమైనంతవరకు ఇంటిపట్టునే ఉంటూ సునాయాసంగా దీన్ని ఎదుర్కోవచ్చు.

మనల్ని మనం కాపాడుకోవడం అనేది అత్యంత ముఖ్యమైన విషయం. అప్పుడే మనవారిని మనం కాపాడుకోగలుగుతాం. విజ్ఞతతో ఆలోచించి మనల్ని ప్రేమించే వారి గురించి తగు జాగ్రత్తలు పాటించి ఆత్మరక్షణ చర్యలు చేపడితే ఈ వైరస్ బారిన పడకుండా ఉంటారు. అదే మానవజాతికి చేసే గొప్ప సేవగా భావించవచ్చు.

ఇక రెండో ఆయుధం- 'ఆరోగ్య క్రమశిక్షణ'. ఇది చాలా చాలా ముఖ్యమైన విషయం.

"జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణ అవసరం. అసలు జీవితమే ఉండాలంటే ఆరోగ్య క్రమశిక్షణ అవసరం".

జీవించి ఉండాలంటే, ఈ వైరస్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే తప్పకుండా క్రమశిక్షణ పాటించడం అవసరం.

చేతులను తరుచుగా సబ్బుతో కడుక్కోవడం, కళ్లు, నోరు, ముక్కు జాగ్రత్తగా చూసుకోవడం, సమూహంలో కలవకపోవడం వంటి జాగ్రత్తలు అందరికి తెలిసినవే కానీ పాటించడం లేదు. ఆరోగ్య క్రమశిక్షణ లేకపోవడమే దీనికి కారణం. క్రమశిక్షణారాహిత్యం ఈ సమస్య ఇంతగా వ్యాప్తి చెందటానికి కారణంగా కనిపిస్తుంది.

ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పం చేసుకొని ఆత్మరక్షణ, ఆరోగ్య క్రమశిక్షణ పాటిస్తూ... అప్రమత్తంగా వుంటూ వైరస్ వ్యాప్తిని అరికట్టి రానున్న విపత్తును చిత్తు చేయాలని కోరుకుంటున్నాము.

ప్రపంచపు పటం ఎల్లలు చెరిపేసిన కరోనా కల్లోల కాలంలో... కష్టాల కాలంలో... అందరం ఒకే మాటమీద నిలిచి... ఒకే బాటమీద నడచి... మన విజ్ఞతతో, విజ్ఞానంతో విజేతలుగా నిలుస్తామన్న విశ్వాసం వుంది.

ఈ వైరస్ ప్రభావం మొదలైన దశ నుంచి అహోరాత్రులు అలుపెరుగక సేవలందిస్తున్న డాక్టర్లకు, నర్సులకు, ఇతర వైద్యసిబ్బందికి, ఇతర శాఖలలో వారికి మా ధన్యవాదాలు, అభినందనలు.

*Let us not join our hands...*
*But let us join our*
*Hearts and thoughts...*
*Together to win the war against*
*Human common rival*
*Corona.*

శ్రీ శార్వరినామ సంవత్సర ఉగాది అందరికీ ఆరోగ్యాన్ని, శుభాన్ని కలుగజేయాలని కోరుకుంటూ, మీ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ...

మీ

**జయ్ తాళ్లూరి**



# TANA EXECUTIVE COMMITTEE - 2019-2021



**Jayasekhar Talluri**
*President*



**Anjaiah Chowdary Lavu**
*Executive Vice President*



**Satish Vemana**
*Past President*



**Ravi Potluri**
*Secretary*



**Sateesh Vemuri**
*Treasurer*



**Ashok Babu Kolla**
*Joint Secretary*



**Venkat Koganti**
*Joint Treasurer*



**Malli Vennam**
*Cummunity Services Coordinator*



**Sunil Pantra**
*Cultural Services Coordinator*



**Sirisha Tunuguntla**
*Women Services Coordinator*



**Lakshmi Devineni**
*International Coordinator*



**Lokesh Naidu Konidala**
*Sports Coordinator*



**Vinay Kumar Maddineni**
*Councilor-at-large*



**Harish Koya**
*Chairman*
*Board of Directors*



**Niranjan Srungavarapu**
*Chairman*
*TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Suresh Kakarla**
*Appalachian*



**Anil. C. Uppalapati**
*Capital*



**Sambaiah Dodda**
*DFW*



**Satish Chundru**
*Mid-Atlantic*



**Vijay Krishna Chilmakur**
*Midwest*



**Koteswara Rao Kandukuri**
*New England*



**Raja Kasukurthi**
*New Jersey*



**Sumanth Ramsetti**
*New York*



**Kiran Duggirala**
*North*



**Saivinodh Thotakura**
*North Central*



**Devendra R Lavu**
*North West*



**Rajanikanth Kakarla**
*Northern CA*



**Srinivasa R. Yalavarthi**
*Ohio Valley*



**Naveen Kalagara**
*Rocky Mountains*



**Kiran Gogineni**
*South East*



**Sridhar Talluri**
*South Central*



**Murali Talluri**
*South West*



**Suresh C. Kandepu**
*Southern CA*

# TANA BOARD OF DIRECTORS - 2019-2021



**Harish Koya**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Jagadish Prabhala**
*Treasurer*



**Dr. Hanumaiah Bandla**
*Director*



**Srinivas Lavu**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*President*



**Satish Vemana**
*Ex Officio Member*
*Past President*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Executive Vice President*



**Ravi Potluri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Sateesh Vemuri**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*



**Ravi Mandalapu**
*Ex-Officio Member*
*Secretary, TANA Foundation*



**Sasikanth Vallepalli**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2019-2021



**Niranjan Srungavarapu**
*Chairman*



**Ravi Mandalapu**
*Secretary*



**Sasikanth Vallepalli**
*Treasurer*



**Hema C Kanuru**
*Joint Secretary*



**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Sivaram Yarlagadda**
*Trustee*



**Viswanatha Nayunipati**
*Trustee*



**Rao Yalamanchili**
*Trustee*



**Venkata R Yarlagadda**
*Trustee*



**Srikanth Polavarapu**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Jayasekhar Talluri**
*Ex-Officio, President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ________________________________________________

Address: ________________________________________________________

Email Address:_____________________________ Phone:_____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: _____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________________________

Billing Address: _________________________________________________

CV Code: _________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# Best Wishes to TANA Members



***Jay Talluri and Family*** - ***TANA President***



***Anjaiah Chowdary Lavu and Family*** - ***TANA Exwcutive Vice President***

# Best Wishes to TANA Members




*Ravi Potluri and Family* - *TANA Secretary*



*Sateesh Vemuri*
*TANA Treasurer*

# Best Wishes to TANA Members



***Harish Koya and Family** - Chairman, TANA Board of Directors*




***Niranjan Srungavarapu and Family** - Chairman, TANA Foundation*

# Best Wishes to TANA Members




***Jagadish Prabhala and Family** - Treasurer, TANA Board of Directors*



***Venkat Koganti and Family***
*TANA Joint Treasurer*

# Best Wishes to TANA Members



***Malli Vemana and Family***
***TANA Community Services Coordinator***



***Sunil Pantra and Family***
***TANA Cultural Services Coordinator***

# Best Wishes to TANA Members



*Laxmi Devineni and Family* - *TANA International Coordinator*




*Lokesh Naidu Konidala and Family*
*TANA Sports Coordinator*

# Best Wishes to TANA Members



***Suresh Kakarla and Family** - TANA Regional Coordinator, Appalachian*



***Satish Chundru and Family***
*TANA Regional Coordinator, Mid-Atlantic*

# Best Wishes to TANA Members



***Raja Kasukurthi and Family***
*TANA Regional Coordinator*
*New Jersey*



***Rajanikanth Kakarla and Family***
*TANA Regional Coordinator*
*Northern California*

# Best Wishes to TANA Members



*Naveen Kalagara*
*TANA Regional Coordinator, Rocky Mountains*



# Best Wishes to TANA Members




bestbrains
LEARNING CENTERS



**Ajay Sunkara**
**(224) 595-4494**

Best Brains
wishes everyone a happy and prosperous New Year.

**For franchises contact:**
**(800) 582 - 0360**
**email: franchise@bestbrains.com**
**www.bestbrains.com**



**Anil Uppalapati**
**(309) 310-9546**

## Start your own
# LEARNING CENTER
## with the help of
# Best Brains

**About Best Brains**

- Franchising Since 2014
- 150+ Locations
- $30,000-$50,000 Setup Cost

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization · Tax ID: 36-3060732

# TANA COVID-19 Helpline

TANA is coming forward to provide accommodation to Indian students who are affected by college and university shutdown due to corona virus preventive measures.

Please contact TANA helpline

**1-855-OUR-TANA**

for anyone in need

The following information is being shared with our members to help answer some of the questions you may have about the ongoing epidemic of **COVID-19** (Corona Virus Disease 2019). While the information here is a summary of the information available today, we strongly advise you to visit the web page of the Center for Disease Control (CDC) at **https://www.cdc.gov/coronavirus/2019-ncov/about/index.html** for latest detailed information on any question you may have.

## CORONAVIRUS DISEASE 2019 (COVID19)

**What is COVID19?**

**COVID19** is a respiratory disease caused by a new coronavirus, that began in China and has spread to many locations throughout the world including US.

**How serious is it?**

The severity of **COVID19** ranges from very mild to severe illness resulting in death. It appears to have a higher death rate than the annual influenza epidemics, particularly among the people in the high-risk populations.

**Who is at high risk of developing severe illness?**

Older adults, and people with serious chronic illnesses like diabetes, heart problems or lung illness are at higher risk of developing serious illness and complications. More information is available at **https://www.cdc.gov/coronavirus/2019-ncov/specific-groups/index.html** for people in high-risk populations.

**How does COVID19 spread?**

The coronavirus causing COVID19 spreads through two main mechanisms:

a) Directly when in close contact with (within 6 feet of) an infected person as the viruses are spread through air when a person with the virus coughs or sneezes, or

b) By touching a surface where the virus landed and then touching one's face, nose or mouth, or another person, with the contaminated hand.

**Is there a vaccine that can protect against COVID19?**

At this time, a vaccine is NOT available to prevent COVID19 infection.

**How does the COVID19 infection manifest?**

Infected persons may develop fever, cough and or shortness of breath within 2-14 days of the exposure. Most people may have only mild symptoms. In severe cases, the disease may progress to cause pneumonia, kidney failure or death.

**Is there a treatment for COVID19 infection?**

There is no treatment for **COVID19** infection other than supportive measures for symptoms of the infection (like fever and cough).

**What to do if I have symptoms?**

(Please visit **https://www.cdc.gov/coronavirus/2019-ncov/about/steps-when-sick.html** for the latest information and more detailed instructions).

Call a doctor if you have these symptoms if you have been in contact with an infected person or recently returned from an area with ongoing community infection.

Stay Home; Avoid Public Areas; Avoid Public Transportation

Wear a Facemask to prevent spreading the infection

Cover your coughs and sneezes

Stay away from other household members and pets

Clean your hands often with soap and water or a hand sanitizer

Ask your healthcare provider to alert the health department.

**How can we avoid the infection?**

Wash hands frequently and thoroughly with soap and water, or use a hand sanitizer.

Disinfect all high-touch surfaces frequently

Avoid close contact with infected people

Maintain distances with other people if your community has a high infection rate.

Ensure you have medications and other essentials at home in case you are restricted from leaving your home

If you have an option to work from home, please utilize the option if the infection is spreading in the community.

**Do I need to wear a Facemask?**

Facemasks are not recommended for people without the infection. A facemask should be used by people who have **COVID-19** and are showing symptoms. This is to protect others from the risk of getting infected. The use of facemasks also is crucial for **health workers** and other **people who are taking care of someone infected with COVID-19 in close settings** (at home or in a health care facility).

**What about travel?**

Currently, there are no travel restrictions within the United States. There are some international areas that are considered high risk and travel advisories in place for travel to China, Iran, South Korea, Italy, Japan, Hongkong as of March 12.

In general, travel or contact with large groups should be minimized to reduce the risk of getting or spreading the infection. Your decision to travel should be based on the following considerations:

- **Is COVID-19 spreading where you're going?**
- **Will you or your travel companion(s) be in close contact with others during your trip?**
  Your risk of exposure to respiratory viruses like **COVID-19** may increase in crowded settings, particularly closed-in settings with little air circulation, if there are people in the crowd who are sick.
- **Are you or your travel companion(s) at higher risk of severe illness if you do get COVID-19?**
  CDC recommends that **travelers at higher risk for COVID-19 complications** avoid all cruise travel and nonessential air travel.
- **Do you have a plan for taking time off from work or school, in case you get exposed to, or are sick with, COVID-19?**
- **Do you live with someone who is older or has a severe chronic health condition?**
- **Is COVID-19 spreading where you live?**

For up to date information on travel advisories, please visit: **https://www.cdc.gov/coronavirus/2019-ncov/travelers/index.html.**

We urge all our members to keep abreast of the latest information about the illness and take all necessary precautions to minimize their exposure to the illness. We sincerely hope that the spread of this virus is contained quickly and conditions return to normal.

*Prepared by*

**Dr. V. Chowdary Jampala**

Director and Past-President, TANA



# కరోనా వైరస్ - COVID-19

### *కరోనా వైరస్ లక్షణాలు ఏమిటి?*

జ్వరం, పొడి దగ్గు, శ్వాస (ఊపిరి) పీల్చడం ఇబ్బంది.

వ్యాధి లక్షణాలు తెలియడానికి రెండ్రోజుల నుండి రెండు వారాలు పడుతుంది. కొంతమందికి ఏ లక్షణాలూ ఉండకపోవచ్చు కూడా. వైరస్ తీవ్రతని బట్టి లక్షణాలుంటాయి. ఒంటరిగా ఒకే చోట తోటి వారికి దూరంగా ఉంటే వ్యాధి తగ్గే అవకాశాలు ఎక్కువ.

అరవయ్యేళ్ల పైగా వృద్ధులూ, దీర్ఘవ్యాధులు ఉన్నవారూ కరోనా వైరస్ వలన తీవ్రంగా అనారోగ్యం పాలు అయ్యే అవకాశాలు ఎక్కువ. వారు మరిన్ని జాగ్రత్తలు పాటించాలి.

### *కరోనా వైరస్ ఎలా వ్యాపిస్తుంది?*

ముఖ్యంగా శ్వాస తుంపర (respiratory droplets) ద్వారా (నోరు లేదా ముక్కు నుండి స్రవించేవి).

ముఖ్యంగా పొడి దగ్గు, తుమ్ములు, ఉమ్మి - వీటి ద్వారా ఒకరి నుండి మరొకరికి పాకుతుంది. కరోనా వైరస్ సోకిన ఉపరితలాలు తాకి, వెంటనే కళ్లు, ముక్కూ, నోరు స్పృశించినా వైరస్ అంటుతుంది.

### *కరోనా వైరస్ ఫ్లూ వ్యాధి కంటే తీవ్రమైనదా?*

అవును.

పరిశోధనల ప్రకారం ఫ్లూ సగటున ఒకరి నుండి మరోకరికి (మహా అయితే ఇద్దరికి) సోకుతుంది. కరోనా వైరస్ ఒకరి నుండి మరో ముగ్గురికి సోకే అవకాశం చాలా ఎక్కువ.

### *కరోనా వైరస్ ఎంత సమయం సజీవంగా వుంటుంది?*

ఉపరితలాన్నిబట్టి మూడు రోజుల వరకూ. ఉపరితలం అంటే- ప్లాస్టిక్ లేదా స్టీల్ లేదా కార్డ్ బోర్డ్ వంటివి.

US National Institutes of Health వారి అధ్యయనం ప్రకారం కరోనా వైరస్ 72 గంటల వరకూ ఉపరి తలం (ప్లాస్టిక్ / స్టీల్) మీద సజీవంగా ఉంటుంది.

ప్లాస్టిక్ / స్టీల్ - 72 గంటలు

రాగి - 4 గంటలు

కార్డ్ బోర్డ్ - 24 గంటలు

శ్వాస తుంపరలు (నోరు లేదా ముక్కులో స్రవించేవి - Respiratory droplets) - 3 గంటలు

### *కరోనా వైరస్ లక్షణాలూ కనిపించకపోతే, అది సోకిందని ఎలా గుర్తించేది?*

గుర్తించడం కష్టం. ఈ వైరస్ మీద పరీక్షల్లో వెనకబడే ఉన్నారు. అందువలనే, ఒకరి నుండి మరొకరికీ, మనకీ సోకకుండా జాగ్రత్తపడాలి. మన చుట్టూ ఉన్న అందరికీ కరోనా వైరస్ తాకిందన్నట్లుగా భావించి జాగ్రత్తలు తీసుకోవాలి. మనకీ సోకిందన్నట్లుగా- వ్యక్తి నుండి ఎడమ (social distancing) ఖచ్చితంగా పాటించాలి.

కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు లేవు కనుక అది వ్యక్తులకి సోకిందన్నది చెప్పలేము. అలాగే ఒకరినుండి మరొకరికి ఎప్పుడు సోకిందన్నదీ నిర్ధారించలేకపోతున్నారు.

అందువలనే, జన సందోహాల మధ్య తిరగడం నివారించాలి.

### *కరోనా 'వ్యాధిలక్షణ రహిత'మయినప్పుడు ఒకరి నుండి వేరొకరికి ఎలా సోకుతుంది? దగ్గూ, తుమ్ములూ కాకుండా మరొకరికి ఎలా అంటుతుంది?*

మాట్లాడేటప్పుడు నోటి తుంపరలు రావడం సహజం. అవి పైకి కనిపించకపోవచ్చు. మాట్లాడేటప్పుడు చేతితో ముక్కు నలపడం, నోరు తాకడం, కళ్లు నులమడం చేస్తూ ఉంటాం.

వెంటేనే ఏ వస్తువునైనా తాకితే వైరస్ మరొకరికి వ్యాపిస్తుంది, వైరస్ లక్షణాలు పైకి కనిపించకపోవచ్చు గాక. అందుకే సబ్బు, నీరుతో 20 సెకండ్ల పైగా చేతులు కడుక్కోమని అంటున్నారు. ముఖ్యంగా తరచూ ముఖాన్ని తాకడం ఖచ్చితంగా ఆపాలి.

### *కరోనా సోకిన వారిని ఎలా సంరక్షించాలి?*

కరోనా వైరస్ పరీక్షా శిబిరాలు తక్కువగానే ఉన్నాయి. మీ కుటుంబసభ్యులకి కరోనా సోకిందో లేదో చెప్పడం కష్టం. అందుకే ఎవరికి వారు వారికి రాకుండా జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలి.

కరోనా సోకిన వారికి ఒక గది కేటాయించాలి. వారు ఖచ్చింతంగా ఫేస్ మాస్క్ ధరించాలి. ఒకవేళ మాస్క్ వలన ఊపిరి పీల్చడం కష్టమైతే, వారికి సేవలందించేవారు మాస్క్ ధరించాలి.

### *కరోనా సోకిన వారు ఎంతకాలం దూరంగా ఉండాలి? తగ్గిందని ఎలా తెలుస్తుంది?*

ఒక్కొక్కరిని బట్టి మారచ్చు. అది కేసుని బట్టి నిర్ధారిస్తారు. వీటికి సంబంధించి వైద్యులు కొన్ని మార్గదర్శక సూత్రాలు పాటిస్తారు.

అవి కొన్ని -

మందులు వాడకుండా జ్వరం బాగా తగ్గినప్పుడు.

దగ్గూ, తుమ్ములూ పూర్తిగా తగ్గినప్పుడు.

సుమారు 24 గంటల తేడాలో రెండు శ్వాస నమూనాల్లో వైరస్ లేదని తేలినప్పుడు.

ఇవన్నీ దాటినా సుమారు రెండు నెలల వరకూ రోగి జాగ్రత్తలు పాటించాలి.

# కరోనాను అరికట్టడానికి సూచనలు

# COVID-19



### దూరంగా ఉండండి

జలుబు, ఫ్లూ వంటి లక్షణాలు ఉన్నవారినుండి దూరంగా ఉండండి.

### తరచుగా చేతులు కడుక్కోండి



మీ చేతులను తరచుగా సబ్బుతోనూ నీళ్ళతోను కనీసం 20 సెకండ్ల వరకు కడుగుకోండి. ముఖ్యంగా టాయిలెట్ వెళ్ళాక; తినే ముందు; దగ్గినప్పుడు, తుమ్మినపుడు, ముక్కు చీదినతరువాత శుభ్రం చేసుకోవడం అవసరం. ఆల్కహాల్ ఆధారిత సానిటైజర్లతో కూడ శుభ్రం చేసుకోవచ్చు.



### మానుకోండి

మీ కళ్ళను, ముక్కును, ముఖాన్ని తాకడం మానుకోండి.



### అడ్డు పెట్టుకోండి

మీరు దగ్గినప్పుడు తుమ్మినప్పుడు నోటికి, ముక్కుకు టిష్యూ లేదా గుడ్డను అడ్డుపెట్టుకోండి.



### క్రిమిసంహారం చేయండి

మీరు తరచుగా తాకే వస్తువులను, వాడే ప్రదేశాలను క్రిమిసంహారక స్ప్రేలతో శుభ్రపరచండి.



### ఇంట్లోనే ఉండండి, వీలైతే ఇంటినుండే పనిచేయండి

మీకు రోగలక్షణాలు ఏవైనా కనిపిస్తే ఇంట్లోనే ఉండండి. మీరు ఆరోగ్యంగా ఉన్నా ఇంటినుండి పనిచేయగలిగే వీలుంటే ఇంటినుండే పనిచేయండి.



సిడిసి సంస్థ వారి సూచనల ప్రకారం ఆరోగ్యంగా ఉన్నవారు మాస్కు ధరించాల్సిన అవసరం లేదు. కరోనా వైరస్ లక్షణాలు ఉన్నవారు మాత్రమే ఆ క్రిములు ఇతరులకు సోకకుండా ముఖానికి మాస్కు ధరించడం అవసరం.

AVIATION WITHOUT BORDERS AWB-USA

Provided for free by AWB-USA for public use; content (c) @ CDC; more free Public Service Announcements are available for download at www.awb-usa.org; donations are welcome.

Vadilal
Ice creams

రుచికరమైన అనుభూతి

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.




Made From 100% Milk

NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.

# 23rd TANA CONFERENCE

## Philadelphia, PA

23rd TANA Biennial conference will be held July 02 - July 04, 2021 at the Pennsylvania Convention Center in Philadelphia. TANA President Jay Talluri, Ravi Potluri Convenor 23rd TANA conference, Harish Koya Chairman BOD and the TANA team visited the convention center and signed the contract with the Pennsylvania Convention Center. Ravi Mandalapu - TANA Foundation Trustees Secretary, Regional Coordinators - Satish Chundru, Raja Kasukurthi, Sumanth Ramisetty, Committee members - Satish Tummala, Nagaraju Nalajula, Sunil Koganti, Sai Jarugula, Sambaiah Kotapati, Gopi Vagvala, Phani Kanthei, Lakshmi Addanki, Ranjith, Krishna Konagalla, Sudhakar Kandhayala etc attended the event.

TANA held its 13th Conference in Philadelphia in 2001 in the leadership of Sri Gangadhar Nadella and after 20 years TANA conference coming back to Philadelphia in the leadership of President Sri Jay Talluri. The 23rd TANA Conference will be showcase of the intellectual, social and cultural confluence of the Telugu people across the Telugu States and North America to show solidarity and commitment to bring our common goals and dreams to fruition.




ROSES


ROSES
KREMP

# పెన్సిల్వేనియాలో తానా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) ఆధ్వర్యంలో మార్చ్ 7వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాల్వర్న్, పెన్సిల్వేనియాలోని చార్లెస్ టౌన్ ఎలిమెంటరీ స్కూల్‌లో జరిగిన ఈ వేడుకలకు ఆరువందల మందికి పైగా ప్రవాసులు హాజరయ్యారు. పెన్సిల్వేనియా స్టేట్ గవర్నమెంట్ రెప్రెజెంటేటివ్ క్రిస్టీన్ హోవార్డ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.




ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగు దశాబ్దాల నుంచి వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న డాక్టర్ ప్రమీల మోటుపల్లి, శ్రీమతి వింధ్య వారణాసి (మహిళల క్రికెట్ టీమ్), పద్నాలుగేళ్లకే డిగ్రీ పూర్తిచేసి విశేష ప్రతిభతో డిగ్రీలు అందుకున్న కుమారి హిమాని దేవభక్తుని తదితరులకు తానా అధ్యక్షుడు జయ్ తాళ్లూరి పురస్కారాలు అందజేశారు. పురస్కార గ్రహీతల ఉత్తేజపూరిత ప్రసంగాలతో పాటు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వీనులవిందుగా జరిగాయి. హైస్కూల్ విద్యార్థినులు అపర్ణ వాగ్వాల, తన్మయి యలమంచి, మన్విత యాగంటి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. మహిళాభ్యున్నతికి తానా తోడ్పాటు అందిస్తోందని మహిళల కోసం తానాలో మహిళారక్ష అనే ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తానా స్త్రీ శక్తి భవనాలు నిర్మించి గ్రామాల్లో మహిళల అభ్యున్నతికి తానా విశేష కృషి చేస్తోందని తానా అధ్యక్షుడు జయ్ తాళ్లూరి తెలిపారు.






TELUGU ASSOCIATION OF NORTH AMERICA






TELUGU ASSOCIATION OF NORTH AMERICA
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
ANA International
W MEN'S
DAY
BRATIONS














తానా మిడ్-అట్లాంటిక్ ఉమెన్స్ కోఆర్డినేటర్ సరోజ పావులూరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తానా ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ లక్ష్మి దేవినేని, ఉమెన్స్ కోఆర్డినేటర్ శిరీష తూనుగుంట్ల, సునీత వాగ్వాల, భవాని క్రొత్తపల్లి, లక్ష్మి అద్దంకి, రాజేశ్వరి కంతేటి, అనుపమ యలమంచలి, యశోద కొనగళ్ల, భవాని మామిడి, అలేఖ్య బొల్లా, తానా కార్యదర్శి రవి పొట్లూరి, బోర్డు చైర్మన్ హరీష్ కోయ, రవి మందలపు, నాగరాజు నలజుల, సతీష్ తుమ్మల, సతీష్ చుండ్రు, సుమంత్ రామిశెట్టి, సునీల్ కోగంటి, చలం పావులూరి, సాయి జరుగుల, ఫణి కంతేటి, రంజిత్, కృష్ణ నందమూరి, రామ ముద్దన, ప్రసాద్, సుధాకర్ కంద్యాల, సాంబయ్య కోటపాటి, తదితరులు పాల్గొన్నారు.

దక్కన్ స్పైస్ రెస్టారంట్ వారు విందు భోజనం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి స్వర్ణ జెవెలర్స్, న్యూయార్క్ లైఫ్ లక్ష్మి మోపర్తి, భూమి అరకు కాఫీ, స్వాప్స్ టెక్నాలజీస్, రవి మందలపు, హరీష్ కోయ, శ్యాంబాబు వెలువోలు ఈ కార్యక్రమ నిర్వహణకు సహాయపడ్డారు.

# From Coast to Coast, nobody offers faster, easier access to India than Air India!






## From the East Coast

Daily non-stop service from New York (JFK) to Delhi, with continuing service to Mumbai



Daily non-stop service from Newark to Mumbai, with continuing service to Delhi

Three weekly non-stop flights from Washington, D.C. to Delhi



## From the Midwest

Daily non-stop service from Chicago to Delhi, with continuing service to Hyderabad



## From the West Coast

Nine weekly flights from San Francisco to Delhi, with continuing service to Bengaluru six times a week

## Seamless Connections from our Delhi Hub

Passengers continuing to Ahmedabad, Amritsar, Bengaluru, Chennai, Hyderabad, Kolkata and Kochi via *select* Air India flights can clear customs and immigration upon arrival at their final destination.

We also have service from Delhi and Mumbai to over 50 other cities across India and South Asia. For details, fares, and reservations, contact your travel agent, or call 800-223-7776.

एअर इंडिया
AIR INDIA

A STAR ALLIANCE MEMBER

**www.airindia.in**

# TANA Mid-Atlantic Sankranthi Celebrations at Harrisburg, PA



Thank you very much for all your overwhelming response for TANA Sankranthi Celebrations at Harrisburg, PA on 1/11/2020. Thanks to TANA President Sri Jay Talluri, Board Chairman Sri Harish Koya, TANA Secretary Sri Ravi Potluri and Foundation Secretary Ravi Mandalapu for their guidance.

Kudos to Mid-Atlantic TANA team Ravi Potluri, Harish Koya, Ravi Mandalapu, Venkat Singu, Sambu Ancha, Kishore Konka, Srinivas Kakarla, Sambha Nimmagadda, Sashi Jasthy, Laxman Bellam, HimaBindu Koduru, Babu Danda, Rambabu Kavuri, Venkat Chimmilli, Sandeep Mamunuri, Venu Makkena, Srinivas Kota, Madhu Koka, Nagarjuna Nalabohula, Naveen Thokkala, Raju Gundala, Sunil Ponduri, Vamshi Muppala, Venkat Muppa, Upendra Devineni, Ramu Karanam, Chandra Verella, Ramu Cherukumalli, Praveen Jampana, Ashok Vanama, Venkatrao Nelluri, Chandu Valluri, Nagaraju Nalajula, Sambaiah Kotapati, Sai Jarugula, Mohan Santosh Malla, Sunil Koganti, Gopi Vagvala, Venu Sangani, Srilakshmi Kulkarni, Krishna Konagalla, Ranjith Mamidi, Saroja Pavuluri, Phani Kantheti, Rajeswari Kantheti etc for spending countless hours to make this program a huge success.

Thanks to our wonderful sponsors without whom we could not make this event a grand success.! Thanks to PARIVAAR Restaurant - Sambasiva Ancha for providing delicious food for this event. Serving to almost 1000+ people without a glitch is an amazing coordination by all the Food Committee Volunteers. Hats off!! Special Thanks to Each and Every sponsor for making this program happened and Undavalli Constructions who served coffee from Araku Bhoomi Instant Coffee. Our Sincere thanks to all

Volunteers, Program coordinators, Choreographers, Participants and all their respective families for their dedication and support.

The highlight of this program is to promote Telugu language among NRI kids by reading Telugu Poems by more than 200 Kid participants. TANA President Jay Talluri joined along with TANA Mid-Atlantic leadership as part of Amma-Nanna-Guruvu poems which were written by Chigurumalla Srinivas. This program is coordinated by Krishna Nandamuri. TANA Harrisburg Team is also recognized TANA youth who successfully conducted Food Drive and donated 1037 lbs of Food to Central Pennsylvania Food Bank few weeks ago.
















TANA leadership richly felicitated President Jay Talluri for tireless efforts in serving the Telugu Community. TANA Team richly felicitated Mr. Kotapati Sambasiva Rao for his services towards TANA Foundation. TANA US Congressmen Scott Perry and Pennsylvania House of Representative Gregg Rothman attended and appreciated TANA for their community service within Greater Harrisburg Area.

The cultural programs by local talent were also conducted on the main stage throughout the evening upholding the tradition of TANA as longtime supporters of dance, drama and stage plays. More than 200 participants performed in 16 different performances. Kudos to the coordinator Srinivas Kakarla and team for all the hard work and commitment. This was followed by the grand finale event of the night, musi-







cal concert by Super Singer Anjana Sowmya and Dheeraj. Actress Ankita entertained the audience with dance steps from Chema Chema song from blockbuster Simhadri movie. The actress and singers were facilitated on the stage by TANA Harrisburg Team. The concert enthralled the audience for about 2 hours & went on to till 10 PM and was very well received by the satisfied audience.

TANA Mid-Atlantic RC Satish Chundru and Team also recognized Anushka Konka for her academic achievements in the schooling. The TANA Leadership and Mid-Atlantic team would like to thank the local community for its support, and the sponsors for their gracious contributions and the vendors for their support and the volunteers for their service and the media for all the support and Mr. Ujwal Kasthala, for artist coordination of the event. TV9 media coverage is done by Mr. Uzwal and TV5 media coverage is done by Mr. Srikar. Our sincere thanks to Mr. Sada Bharatha for live telecasting of the event, Mr. Atreia Sindiri and Mr. Srinivas Bandi for taking pictures

# Distribution of ASU Machines by TANA to Pochampally Weavers

TANA distributed first round of ASU Machines developed by Padma Sri Mallesham to Pochampally Weavers. Last month MOU is executed between TANA and Telangana government to distribute 1000 ASU machines for pochampally weavers in next 2 years.

Sri K.T. Rama Rao (KTR) garu, Hon'ble Minister for IT, Industries and Textiles graced the event as chief guest along with Sri Puvvada Ajay kumar garu, Honorable Minister for Transport and Sri Jayesh Ranjan Garu, Principal Secretary for IT & Textiles.

Jay Talluri, President of Tana, Sasikanth Vallepalli, Treasurer for Tana Foundation, Rekha Uppuluri of NJ and Rao Linga participated in this event.

The first round of ASU Machines are distributed by Honorable Minister KTR garu and Jay Talluri garu.

Hon'ble Minister KTR garu appreciated Tana and Team square volunteers for assisting Telugu people during catastrophic situations and the minister also felicitated TANA president, Jay Talluri garu.

Jay Talluri garu and Sasikanth Vallepalli garu explained about the TANA activities and new initiatives that are getting launched in respect to vaccination program and education programs to honorable minister.





Jay Talluri garu addressed the Media and explained about MOU that is signed by Niranjan Srunga-varapu, Foundation Chairman. He also thanked and appreciated Raja Kasukurthi, Project co-ordinator and who is instrumental in identification of this project. ✾









# DIGITAL HEALTH EVENT






The TANA Raleigh team has conducted a digital health needs event for Senior Citizens, and this is an event that helps Telugu entrepreneurs explore this space. Our Business & Entrepreneurship Committee's National Co-chair Kiran Kakarlamudi led this event and we sponsored it. About 60 senior executives and business leaders from health care and IT fields attended this event. Many thanks to our committee members Praveen Tatineni, Rajesh Yarlagadda, and Raj Kollipara & Sridhar Goranti. We thank our President Jay Talluri garu, EVP Anjaiah Chowdary garu, Secretary Ravi Potluri, Treasurer Satish Vemuri garu & Community Services coordinator Malli Vemana for their guidance and help.










SOLUTIONS
Patients, Providers, Payers, Pharma, Medical Devices, Public Health
ISSUES
INNOVATIONS
SOLUTIONS
RTI

# TANA-NW PORTLAND SHELTER COOKING




**TANA NW volunteers, led by regional coordinator, Dev Lavu, cooked and served meals at Salvation Army, Portland on March 1st, 2020. Thank you volunteers, Sriram Godavarthi, Bala Kodali, Arun, Dharam Telkar. A special thanks to our sponsors for this month, Triveni and Mrudula Beesetti for your contribution and support.**







# TANA Friends and Family CPR & AED Training Workshop in Edison, NJ






TANA New Jersey team successfully conducted Friends and Family CPR & AED training workshop in Edison, NJ. There were about 50 people registered and attended this workshop and learnt about how to provide CPR, AED and relieve choking for adults and kids. The workshop attendees felt they are well prepared after the training to provide care for chocking emergencies and perform CPR, and use an AED device for patients of all ages when the emergency need arises. NJ TANA team did presentation related to Heart Attack, Cardiac Arrest, and Stroke as well as Video training session with dummy inflatable manikins. People who attended praised this TANA initiative and they all said this is very helpful to learn life saving skills.

Thank You TANA President Jayasekhar Talluri garu and TANA community services coordinator Malli Vemana garu for the initiative. TANA NJ Team appreciates Anjaiah Chowdary Lavu garu (EVP–TANA) and Rajesh Adusumilli garu for the support and advises.

Thank you Vamsi Vasireddy, Sree Chowdary Konanki, Rekha Uppuluri, Srinivas Oruganti, Sai Paleti and all TANA NJ Team volunteers to make this program successful.

We will continue conducting this TANA Friends and Family CPR & AED training workshop going forward and our NJ TANA Team goal is to train 500 people in next 6 months. Thank You Laxmi Devineni garu (TANA International Coordinator) for reaching out to different communities to arrange this life saving workshop.

పి. సత్యవతి

# ఇల్లలకగానే...




ఇల్లాలు కాకపూర్వం ఓ యువతి. చదువూసంధ్య తెలివీ చాకచక్యం, సమయస్ఫూర్తీ, హాస్యం, లాస్యం అన్నీ కలిగిన అమ్మాయి.

అమ్మాయి అందం తెలివీ, వాళ్ల నాన్న ఇచ్చిన కట్నం బాగా నచ్చిన ఓ చిన్నవాడు ఆ అమ్మాయి మెడలో మూడుముళ్లూ వేసి, ఓ ఇంటికి ఇల్లాల్ని చేసి, 'ఇదిగో అమ్మడూ ఈ ఇల్లు నీది' అని చెప్పేడు. ఆ ఇల్లాలు వెంటనే పయిట నడుముకి బిగించి, ఇంటిని అందంగా అలికి ముగ్గులు పెట్టింది. ఆ చిన్నవాడు వెంటనే ఆ ఇల్లాల్ని మెచ్చుకుని, ''నువ్వు ఇల్లు అలకడంలో నేర్పరివి- ముగ్గులు వెయ్యడంలో అంత కన్నా నేర్పరివి- సెభాష్ కీప్ ఇట్ ఆప్,'' అని ఇంగ్లీషులో మెచ్చుకుని భుజం తట్టాడు-





స్త్రీవాద సాహిత్యానికి కొత్తచూపునిచ్చిన రచయితగా పి. సత్యవతిగారికి తెలుగు సాహిత్య ప్రపంచంలో ఘనమైన పేరే ఉంది. ఆవిడ కథలు ఆలోచింపజేస్తాయి. ఆ ఆలోచనలు ఒకపట్టాన మనల్ని వదలవు. ఆవిడ సృజించిన పాత్రలు మనల్ని వెంటాడుతూ ఉంటాయి. స్త్రీవాద సాహిత్యమంటే మగవాళ్లను తిట్టిపోయటమే అనే తొలినాళ్ల అపప్రథను తొలగించటంలో సత్యవతి రచనల పాత్ర ప్రధానమైనదే. ఆవిడ కథలు దేనికదే ప్రత్యేకమైనవి. ఇప్పుడు మీరు చదువుతున్న 'ఇల్లలకగానే...' కథ ఒక రకంగా నడిస్తే, అందుకు పూర్తి భిన్నంగా 'సూపర్‌మామ్ సిండ్రోమ్' కథ ప్రయోగాత్మకంగా సాగుతుంది. 'పిల్లాడొస్తాడు' కథ ఉత్కంఠను రేపుతుంది.

యాభై సంవత్సరాల సాహిత్య ప్రస్థానంలో అరవై, డెబ్భై కథలు మాత్రమే రాసినా, ఆ కథలకున్న స్థాయిని బట్టి దాదాపు అన్ని కథలూ నిలబడేవే. కథలతోపాటు నాలుగు నవలలు రాశారు. అనేక కథల్ని, వ్యాసాల్ని ఇంగ్లీషు నుంచి తెలుగులోకి అనువదించారు. ఇటీవల కాలంలో ఆవిడ ఇంగ్లీషు నుంచి అనువదించిన రెండు పుస్తకాలు అనువాదంలోనూ సృజనాత్మకతకు పెద్దపీట వేసేవిగా ఉంటాయి. మా నాయన బాలయ్య, ఒక హిజ్రా ఆత్మకథ మంచి అనువాదాలుగా పాఠకుల ప్రశంసను పొందాయి. కేంద్ర సాహిత్య అకాడెమి కోసం నలభై తెలుగు కథలను ఆంగ్లంలో ప్రచురించిన ... సంపుటానికి సంపాదకత్వం వహించారు.

2020 సంత్సరానికి తమిళం నుంచి ఆంగ్లానికి, ఆంగ్లం నుంచి తెలుగులోకి వెలువడిన 'ఒక హిజ్రా ఆత్మకథ'కుగాను సత్యవతికి కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం లభించింది. జూన్ నెలలో ఈ పురస్కారం అందుకోబోతున్నారు. ఈ సందర్భంగా సత్యవతి కథలకు పర్యాయపదంగా నిలిచి, ఎంతో ప్రాచుర్యం పొందిన 'ఇల్లలకగానే...' కథ పాఠకుల కోసం...

దాంతో ఆ ఇల్లాలు తెగ మురిసిపోయి, ఇల్లలకడమే ధ్యేయంగా తన జీవితాన్ని కొనసాగించింది. ఎల్లప్పుడూ ఇంటిని పరిశుభ్రంగా అలికి రంగురంగుల రంగవల్లికలు తీర్చిదిద్దింది. ఆవిధంగా ఆమె జీవితం మూడు అలుకు గుడ్డలూ- ఆరు ముగ్గుబుట్టలుగా సాగిపోతూ వచ్చింది. కానీ ఒకనాడా ఇల్లాలు ఇల్లలుకుతూ అలుకుతూ, 'నాపేరేమిటి చెప్మా' అనుకుంది. అలా అనుకుని ఉలిక్కిపడింది. చేతిలో అలుకు గుడ్డా, ముగ్గుబుట్టా అక్కడ పడేసి కిటికీ దగ్గర నిలబడి తల గోక్కుంటూ, 'నా పేరేమిటి- నా పేరేమిటీ!' అని తెగ ఆలోచించింది. ఎదురుగా ఇంటికి నేమ్‌బోర్డ్ వ్రేలాడుతోంది. మిసెస్ ఎం. సుహాసిని ఎం.ఏ., పిహెచ్.డి- ప్రిన్స్‌పాల్ 'ఎక్స్' కాలేజి అని- అవును అలాగే తనకీ ఓ పేరుండాలి కదా- ఇలా మర్చిపోయానేమిటి? ఇల్లలికే సంబరంలో పేరు మరిచిపోయాను- ఇప్పుడెలాగ అనుకుని ఆ ఇల్లాలు కంగారు పడిపోయింది. మనసంతా చికాగ్గా అయిపోయింది. ఎలాగో ఆపూటకి ఇల్లలకడం కానిచ్చింది. అంతలో పనిమనిషి వచ్చింది- పోనీ ఆమెకైనా గుర్తుందేమోనని, "అమ్మాయ్ నా పేరు నీకు తెలుసా!" అని అడిగింది.

"అదేమిటమ్మా అమ్మగార్ల పేర్లతో మాకేమిటి పని! మీరంటే మాకు అమ్మగారే- ఫలానా తెల్లమేడ క్రింద భాగంలో అమ్మగారంటే మీరు," అన్నది ఆ అమ్మాయి.

'అవున్లే పాపం నీకేం తెలుసు,' అనుకుంది ఇల్లాలు.

స్కూల్‌నించి మధ్యాహ్నం భోజనానికి వచ్చారు- పిల్లలకైనా గుర్తుందేమో నా పేరు- అనుకుంది ఇల్లాలు.

"ఓరే పిల్లలూ నా పేరు మీకు తెలుసా?" అని అడిగింది.

వాళ్లు తెగ ఆశ్చర్యపడిపోయి,

"నువ్వు అమ్మవి. నీ పేరు అమ్మే- మేం పుట్టినప్పటినించీ మాకు తెలిసింది అదే. నాన్నగారి పేరుతో ఉత్తరాలొస్తాయి. ఆయన్నంతా పేరుతో పిలుస్తారు గనుక మాకు తెలుసు. నీ పేరు నువ్వు నాకెప్పుడు చెప్పలేదుగదా. పోనీ నీ పేరుతో ఉత్తరాలు కూడా రావు," అనేశారు వాళ్లు.

అవును తనకెవరు ఉత్తరాలు రాస్తారు? అమ్మా నాన్న ఉన్నారుగానీ నెలకో రెండు నెలలకో ఓసారి ఫోన్ చేస్తారు. చెల్లెళ్లు అక్కలూ కూడా వాళ్ల వాళ్ల ఇళ్లు అలుక్కోడంలో నిమగ్నమై ఉన్నారు. వాళ్లు ఏ పెళ్లిలోనో పేరంటంలోనో కలిస్తే కొత్తముగ్గుల్ని గురించో- వంటల్ని గురించో మాట్లాడుకోడమేగానీ ఉత్తరాలు లేవు- ఇల్లాలు నిరాశపడిందిగాని ఆమెకి అశాంతి ఎక్కువైంది. తన పేరెలాగైనా గుర్తు తెచ్చుకోవాలనే తపన ఎక్కువైంది. అంతలో పక్కింటావిడ పేరంటం పిలవడానికొచ్చింది. పోనీ ఆవిడకేమైనా గుర్తుందేమోనని అడిగితే ఆవిడ కిసుక్కున నవ్వేసి,

"మరే మీ పేరు నేనడగాలేదు- మీరు చెప్పాలేదు. కుడిచేతి వైపు తెల్లమేడావిడ అల్లదుగో ఆ మందుల కంపెనీ మేనేజరుగారి భార్య అనో లేకపోతే తెల్లగా పొడుగ్గా ఉంటుందే ఆవిడ అనో చెప్పుకుంటాం- అంతే," అనేసింది ఆ ఇల్లాలు.

ఇంక లాభంలేదు- పిల్లల స్నేహితులు మాత్రం ఏం చెప్తారు- వాళ్లకి కమలావాళ్ల అమ్మ అనో, ఆంటీ అనో తెలుసు- ఇక భర్తగారొక్కరే శరణ్యం- ఆయనకే గుర్తుంటే ఉండాలి.

రాత్రి భోజనాల దగ్గర అడిగింది, "ఏవండీ నా పేరు మర్చిపోయానండీ. మీకు గుర్తుంటే చెప్పరా!"

భర్తగారు పెద్దగా నవ్వేసి. "అదేమిటోయ్ ఎన్నడూ లేనిదివ్వాళ్ల పేరు సంగతి ప్రస్తావిస్తున్నావు. నిన్ను పెళ్లయిన్నాటి నుంచీ 'ఏమోయ్' అని పిలవడం అలవాటైపోయింది. నువ్వు కూడా అలా పిలవకండి



నా పేరు నాకుంది కదా అని చెప్పలేదు. అందుకని నేనూ మర్చిపోయాను. ఇప్పుడేం- నిన్నందరూ మిసెస్ మూర్తి అంటారుగదా,'' అన్నాడు.

''మిసెస్ మూర్తి కాదండీ నా అసలు పేరు నాక్కావాలి. ఎలాగిప్పుడు?'' అన్నది ఆవేదనగా.

''దానికేం, పోనీ ఏదో ఒక పేరు పెట్టేసుకో కొత్తది,'' అని సలహా ఇచ్చాడు ఆయన.

''బావుందండీ. మీ పేరు సత్యనారాయణ మూర్తి అయితే మిమ్మల్ని శివరావు అనో సుందరరావు అనో పెట్టుకోమంటే ఊరుకుంటారా? నాపేరే నాక్కావాలి,'' అన్నది -

''బాగానే ఉంది చదువుకున్నావుగదా- సర్టిఫికెట్ల మీద పేరుంటుంది గదా! ఆ మాత్రం కామన్‌సెన్స్ లేకపోతే ఎలా? చూసుకో వెళ్లి,'' అని సలహా ఇచ్చాడాయన మళ్లీ.

ఇల్లాలు సర్టిఫికెట్ల కోసం హోరాహోరీ వెతికింది. బీరువాలో పట్టుచీరెలు, షిఫాన్ చీరెలు, నేత చీరెలు, వాయిల్ చీరెలు వాటి మాచింగ్ జాకెట్లు, లంగాలు, గాజులు, పూసలు, ముత్యాలు, పిన్నులు, కుంకుమ భరిణెలు, గంధం గిన్నెలు, వెండి కంచాలు, బంగారం నగలు అన్నీ పొందికగా అమర్చి ఉన్నాయే గానీ అందులో ఎక్కడా సర్టిఫికెట్ల జాడలేదు. అవును, తను పెళ్లయిన తరువాత ఇక్కడికొచ్చేటప్పుడు అవి తెచ్చుకోలేదు.

''అవునండీ, నేను అవి ఇక్కడికి తెచ్చుకోలేదు. నేను మా ఊరు వెళ్లి సర్టిఫికెట్లు వెతుక్కుని నా పేరు అడిగి తెలుసుకుని రెండు రోజుల్లో వచ్చేస్తాను,'' అని అడిగింది భర్తని.

''బాగానే ఉంది పేరుకోసం ఊరెళ్లాలా ఏం? నువ్వు ఊరెడితే ఈ రెండు రోజులూ ఇల్లెవరలుకుతారు?''అన్నాడు నాధుడు. అవును నిజమేమరి, తనందరికన్న బాగా అలుకుతుందని గదా ఆ పని ఎవర్నీ చెయ్యనివ్వలేదు ఇన్నాళ్లూ. ఎవరి పన్లు వాళ్లకున్నాయి. ఆయనకి ఉద్యోగం- పిల్లలకి చదువులు- వాళ్లకెందుకులే శ్రమపాపం అనుకుని తనే ఆ పని చేస్తూ వచ్చింది. వాళ్లకి అసలు చేతకాదు మరి-

అయినా పేరు తెలీకుండా ఎలా బ్రతకడం. ఇన్నాళ్లు ఆ విషయం గుర్తురాలేదు గనుక సరిపోయిందిగానీ గుర్తొచ్చాక కష్టంగానే ఉంది.

''రెండురోజులెలాగైనా కష్టపడండి- నేవెళ్లి నా పేరు కనుక్కుని రాకపోతే బ్రతకలేకుండా ఉన్నాను,'' అని బ్రతిమిలాడి బయటపడింది ఇల్లాలు.

''ఏమ్మా ఇంతర్జంటుగా వచ్చావు? ఆయనా పిల్లలూ బావున్నారా! ఒక్కదానివే వచ్చావేం?'' అని అమ్మానాన్నా అప్యాయంగానే పలకరించినా అందులో కొంత సందేహాన్ని కూడా జోడించారు. వచ్చినపని వెంటనే గుర్తుకొచ్చి,

''అమ్మా నా పేరేమిటో చెప్పమ్మా,'' అనడిగింది ఎంతో దీనంగా ఇల్లాలు.

''అదేమిటమ్మా నువ్వు మా పెద్దమ్మాయివి. నీకు బి.ఏ.దాకా చదువు చెప్పించి యాభైవేలు కట్నం ఇచ్చి పెళ్లిచేశాం- రెండు పురుళ్లు పోశాం- ప్రతి పురిటికీ ఆస్పత్రి ఖర్చులు మేమే భరించాం- నీకిద్దరు పిల్లలు. మీ ఆయనకి మంచి ఉద్యోగం- చాలా మంచివాడు కూడానూ- నీ పిల్లలు బుద్ధిమంతులు.''

''నా చరిత్ర కాదమ్మా- నాపేరు కావాలమ్మా నాకు. పోనీ నా సర్టిఫికెట్లు ఎక్కడున్నాయో చెప్పు.''

''ఏమోనమ్మా ఈమధ్యన అలమారల్లో పాత కాగితాలు ఫైళ్లు అన్నీ ఖాళీచేసేసి గాజుసామాన్లు



సర్దించాం. కొన్ని ముఖ్యమైన ఫైళ్లు అటకమీద పడేశాం. రేపు వెతికిద్దాంలే- ఇప్పుడు వాటికేం తొందర. హాయిగా స్నానం చేసి భోజనం కానియ్యమ్మా," అన్నది ఆ ఇల్లాలి తల్లి. ఇల్లాలు హాయిగా స్నానం చేసి భోజనం చేసింది కానీ నిద్రరాలేదు. ఆడుతూ పాడుతూ ఇల్లలుకుతూ ముగ్గువేస్తూ పేరు మర్చిపోవడంవల్ల ఇలా ఇన్ని కష్టాలొస్తాయని ఎప్పుడూ అనుకోలేదు.

తెల్లవారిందిగానీ అటకమీద ఫైళ్లలో సర్టిఫికెట్లు వెతకడం పూర్తికాలేదు. ఈలోగా ఆ ఇల్లాలు కనపడ్డ మనిషినల్లా అడిగింది- చెట్టునడిగీ- పుట్టనడిగీ- చెరువునడిగీ- తను చదివిన స్కూలునడిగీ- కాలేజీనడిగీ- అరచీ ఆక్రోశించి ఎట్టకేలకు ఓ మిత్రురాలిని కలిసి తన పేరు సంపాదించింది. ఆ స్నేహితురాలు తనలాగే, తనతోనే చదువుకుని తనలాగే పెళ్లి చేసుకుని, తనలాగా బ్రతుకే ఇల్లలకడంగా కాకుండా, ఇల్లలకడం బ్రతుకులో ఓ భాగంగా బ్రతుకుతూ తన పేరునూ- తన స్నేహితురాళ్ల పేర్లనూ కూడా గుర్తుంచుకున్న వ్యక్తి. ఆ స్నేహితురాలు ఈవిణ్ణి చూడగానే గుర్తుపట్టి, "ఓ హాయ్ శారదా! నా ప్రియమైన శారదా," అని కేకలు పెట్టి కౌగిలించేసుకుంది. అప్పుడా ఇల్లాలికి దాహంతో ఆర్చుకుపోయి, ఎండిపోయి ప్రాణం పోవడానికి సిద్ధపడినవాడికి కొత్త కూజాలో నీళ్లు చెంచాతో నోట్లో పోసి బ్రతికించిన చందంగా- బ్రతికించింది ఆ స్నేహితురాలు.

"నువ్వు శారదవి. నువ్వు మన స్కూల్లో టెన్త్ క్లాసులో ఫస్ట్ వచ్చావు, కాలేజీలో జరిగిన మ్యూజిక్ పోటీల్లో ఫస్టొచ్చావు. అప్పుడప్పుడు మంచి మంచి బొమ్మలు వేసేదానివి. మనందరం పదిమంది స్నేహితులం. వాళ్లందర్నీ నేను అప్పుడప్పుడూ కలుసుకుంటూనే ఉన్నాను. మేం ఉత్తరాలు రాసుకుంటూనే ఉన్నాం. నువ్వొక్కదానివే మాకు అందకుండా పోయావు! చెప్పు ఎందుకు అజ్ఞాతవాసం చేస్తున్నావు," అని నిలదీసింది ఆవిడ.

"అవును ప్రమీలా- నువ్వు చెప్పింది నిజం. నేను శారదనే- నువ్వు చెప్పేదాకా నాకు జ్ఞాపకం రాలేదు. నా మెదడులోని అరలన్నీ కూడా ఇల్లు ఎంత బాగా అలకాలీ అనే విషయం మీదే కేంద్రీకృతం అయిపోయాయి. ఇంకేం గుర్తులేదు. నువ్వు కనపడకపోతే నాకు పిచ్చెక్కిపోయేది," అంది శారద అనే పేరు గల ఆ ఇల్లాలు. శారద సరాసరి ఇంటికి వచ్చి అటక ఎక్కి పాత ఫైళ్లు తిరగదోడి తన సర్టిఫికెట్లు, తను వేసిన బొమ్మలు, పాత అల్బంలు అన్నీ సాధించింది. తను స్కూల్లో కాలేజీలో గెలుచుకున్న ప్రైజులు కూడా వెతికి పట్టుకుంది.

కొండంత సంతోషంతో ఇంటికి తిరిగివచ్చింది. "నువ్వు లేవు- ఇల్లు చూడెలా ఉందో- సత్రంలా ఉంది. అమ్మయ్య నువ్వొచ్చావు ఇంక మాకు పండగేనోయ్," అన్నాడు శారద భర్త.

"ఇల్లలకగానే పండగకాదండీ- అవునుగానీ ఇకనుంచీ నన్ను ఏమోయ్ గీమోయ్ అనకండి నా పేరు శారద. శారదా అని పిలవండి తెలిసిందా," అని కూనిరాగాలు తీస్తూ హుషారుగా లోపలికి వెళ్లింది. ఏ మూల దుమ్ము ఉందో ఎక్కడ సామాన్లు ఆర్డర్‌లో లేవోనని చాలా సీరియస్‌గా వెతుకుతూ, డిసిప్లిన్ కోసం తపనపడే శారద రెండురోజులుగా దులపని సోఫాలో హాయిగా చేరబడి, తను తెచ్చిన బొమ్మల్ని పిల్లలకి చూపిస్తూంది. ❀

## యువత ప్రతిభకి పట్టం

*మన పిల్లలు ఎందరో అనేక రంగాలలో అసాధారణ ప్రతిభా పాటవాలని ప్రదర్శిస్తున్నారు. ఇటువంటి అసాధారణ ప్రతిభావంతులెవరైనా మీకు తెలిస్తే దయచేసి మాకు తెలియచెయ్యండి. తానాపత్రికలో పరిచయం చేద్దాము.*

***Please email to editor@tana.org***

CURIE LEARNING

*learning with the leader ...*

# WE ARE LOOKING
## for FRANCHISEE PARTNERS



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**



# కాబోయే కథకులకు పనికొచ్చే చిట్కాలు

ఆరుద్ర



బొమ్మలు: బాపు

మనం చదివే చాలా కథలకన్నా, మనం రాసే కథలే మనకి బాగుంటున్నాయి. అయినా మనం పంపించే కథలు ఈ పత్రికలవాళ్లు ప్రచురించరేం? అని మీరెప్పుడైనా బాధపడ్డారా? ఇప్పుడూ పడుతున్నారా? పడకండి. ధైర్యం చేతబట్టుకొని, కాళ్లు నిలదొక్కుకోండి.

మీరు పంపించే కథలు మీకొక్కరికే బాగుంటే చాలదు. అందరికీ బాగుండాలి. అప్పుడే సంపాదకులు వాటిని ప్రచురిస్తారు. బాగున్న కథల్ని పత్రికలవాళ్లు కళ్లకద్దుకొని మరీ ప్రచురిస్తారు. వేసిన వాటికి తృణమో, పణమో పారితోషికం కూడా ఇస్తారు. (పూర్వం రమారమీ తృణమే ఇచ్చేవారు. ఇప్పుడు పణం ఇస్తున్నారు.)




బాగా ఉండేటట్టు కథ రాయాలంటే దానికి అనుభవం కావాలి.

"చాల్లేవయ్యా! ఆపాటి అనుభవం మాకూ ఉంది. ఊకొట్టడం వచ్చిన దగ్గర్నుంచీ కథలు వింటున్నాం. కూడబట్టుక్కొని చదవడం మొదలెట్టిన దగ్గర్నుంచీ కథలు చదివేస్తున్నాం. కాంపోజిషన్లు రాయడం మొదలెట్టిన మర్నాటి నుంచి కథలూ రాస్తున్నాం. ఇంతకన్నా ఇంకేం కావాలి?" అని మీలో ఏ ఒక్కరైనా అనగలిగితే మీకు అనుభవముందని తప్పకుండా ఒప్పుకుంటాను. చిన్నప్పట్నుంచీ కథలు వినాలనీ, చదవాలనీ, వ్రాయాలనీ తహతహ ఉన్న వాళు మంచి కథకులవడానికి అవకాశా లున్నాయి.

భాగవతం రాసిన బమ్మెర పోతరాజుగారు మాత్రం ఎలా రాశారు? విబుధవరులవల్ల విన్నంత, కన్నంత... తెలియవచ్చినంత తేటపరిచారు. ఆహా! దొరికింది కీలకం! ఇదే మంచి కథలు రాయడానికి సూత్రం! కథ రాసేవాడు, ముందు బోలెడంత వినాలి. లాకాయిూ లూకాయివాళ్లు చెప్పేది కాదు. విబుధవరులు చెప్పేది. ఆ తరవాత కనాలి. (అప్పుడే కథలు కనకూడదు, ఆమాటకొస్తే కలలూ కనకూడదు. లోకాన్ని చూడాలి) కన్న తరవాత

తెలుసుకోవాలి. కన్నవీ, విన్నవీ, తెలుసుకున్నవీ కలగలుపు చేసేసి చెప్పాలి. (మామూ్మలుగా కాదు, తేటపరచాలి) అలా చేస్తే అందరూ భాగవతమంత బాగుండే రచనలు చేయగలరు.

"అబ్బే! అంత పెద్ద ఆశలేం లేవు. నేను ఛస్తే బమ్మెర పోతరాజుగారంతవాణ్ణి కాలేను. ఏదో చిన్న కథ రాసి, అది పత్రికలో పడితే నా పేరు చూసి మురిసిపోదామని ముచ్చట పడుతున్నాను," అంటారా? మీరింక కథలు రాయక్కర్లేదు. మీ ముచ్చట తీర్చడానికి మీరు రాసిన కథ బాగున్నా (మీకు) బాగులేకపోయినా (అందరికీ) ఏ సంపాదకుడూ ప్రచు రించి, ఇతర పాఠకుల్ని ఇబ్బంది పెట్టలేడు. అచ్చులో ఈ పేరు చూసుకోఆనికి అనేకానేక మార్గాంతరాలున్నాయి. మంచి నిధులకు విరాళాలివ్వండి. మీ పేరు అచ్చులో చూడొచ్చు. లేదా మరో మార్గముంది.




ఈ మార్గం మాత్రం తొక్కకండి. చిక్కులు పడతారు. మొదటి అచ్చులో పడి, తరువాత ఉచ్చులోనూ పడతారు. పేరు తెచ్చుకోవలసిందే! (చెడ్డ పేరు కాదు, మంచి పేరు) పెద్ద ఆశయాలుంటేనే గాని, చిన్న (మెత్తు) పేరు సైతం రమ్మన్నారాదు. బమ్మెర పోతరాజుగారి ఉపమానమే మళ్లీ తీసుకుందాం. ఆయన భాగవతం రాశారంటే ఎలా రాశారు? గంటం పట్టుకొని తాటాకుల మీద చెక్కారు. దానికెంత ఓపిక కావాలి. బోలెడంత. ఆయనకున్నంత ప్రజ్ఞ లేకపోయినా, అంత ఓపిక మీకూ ఉంటే మీరూ కథకు లవుతారు.



'అభ్యాసం కూసువిద్య,' అన్నారు పెద్దలు. సాధనమున పనులు సమకూరు 'ధరలోన' అని కూడా వాళ్లే అన్నారని ఎందరెందరో ఉద్ఘాటిస్తున్నారు. మీరు కథకు లవడానికి సాధనాలేమిటో ఆలోచిద్దాం.

కథ రాయాలంటే ఏంకావాలి? కథే కావాలి. చెప్పడానికేం లేకపోతే చెప్పేం ప్రయోజనం. కొంతమంది గొప్ప కథకులు ఏం లేకపోయినా గొప్ప గొప్పగా చెప్పేస్తారు. వాళ్లు ఏమిటి వ్రాశారని కాదు, ఎలా వ్రాశారని మనం చదువుతాం. వాళ్లలాగా చెయ్యి తిరిగాక అలా మీరూ రాయొచ్చుగాని ప్రస్తుతం కథ ఉన్న కథలే రాయండి.

సరే, కథ కావాలి. ఇది ఇంతకుముందు ఎవరూ ఎక్కడా రాయనిదైతే చాలా మంచిది. దేనిమీద రాయడ అని బాదపడకండి. హాస్యమాడేవాళ్లు 'దేనిమీద అని ప్రశ్నేమిటి, అందరూ కాగితం మీదే రాస్తారు,' అని సమాధానం చెప్తారు.

అబ్బ! గోడమీద కథ రాయడం చాలా కష్టం.

పూర్వం అలంకార శాస్త్రజ్ఞులు ఫలానా ఫలానా విషయాల గురించే వ్రాయాలి, అంటూ అనుశాసనం చేశారు. కాబట్టి ఇబ్బంది లేదు. ఇప్పుడో అన్నీ కావ్య వస్తువులే!

కుక్కపిల్లా
అగ్గిపుల్లా
సబ్బుబిళ్లా
కాదేదీ కవిత కనర్హం

అన్నాడు ఆధునిక కవి. దేని గురించైనా మనం రాయొచ్చు. "ఒక కుక్కపిల్ల సైకిల్ కింద పడింది.



కుయ్యోమని అరిచింది. ఆ అరుపు పక్కనున్న ఆఫీసులోని గుమాస్తా విన్నాడు. వింటూ, పర ధ్యానంగా హెడ్‌గుమాస్తా పైన కలం విదిలించాడు. సిరా పడింది. హెడ్ గుమాస్తాకి కోపం వచ్చింది. గద్దించాడు. గుమాస్తా గాభరా పడ్డాడు. సిరాబుడ్డి మీద పడ్డాడు. ఫైలు పాడైంది. అతడు చిరాకుగా ఉన్నాడు. అప్పుడే పెద్ద ఆఫీ సరొచ్చాడు. ఆయన హెడ్ గుమాస్తాని పిలిచాడు. చిరాకులో ఆయున వినిపించుకోలేదు," ఇలా ఎంత గొలుసైనా అల్లుకు పోవచ్చు.

పెద్ద ఆఫీసరు చిన్న గుమాస్తాని తరువాత మెచ్చు కున్నాడు. సిరా ఏ ఫైలుమీద పడి పేజీలని అలికేసిందో, ఆ పేజీలలో దొంగలెక్కలున్నాయి. అవి తనిఖీ చేసేవాళ్లకి అంతుచిక్కలేదు. అను మానించారు. ఆ ఫైలు పోలీసు లేబరేటరీకి పంపించారు. నేరం బయటపడింది. పెద్ద ఆఫీసరుకి, హెడ్ గుమాస్తాకి శిక్ష పడింది. చిన్న గుమాస్తాకి ప్రమోషనొచ్చింది. అతడు సంతోషంగా యింటికి వెడుతూ ఉంటే సైకిల్ కిందపడ్డ కుక్క ఎదురొచ్చింది. నీ మూలాన నాకు ప్రయోషన్ అని దాన్ని అతడు



సమీపించి లాలించాడు. అది అతని చెయ్యి కరిచింది. అతడు వెధవకుక్క? అని రాయితో కొట్టాడు. అది పారిపోతూ కారు కిందపడి చచ్చిపోయింది. చిన్న గుమాస్తా దాన్ని చూసి ఏమను కున్నాడు...?

చూశారా మీకే ఉదాహరణ చెప్పాలని ఇంత కథ అల్లేశాను. ఇలాగ మీరూ అల్లొచ్చు. ఈ కుక్క కథ టూకీగా చెప్పాలంటే ఇలా చెప్పానా! ఇదే చిలువలూ, పలవలూ చెక్కి పెద్ద కథని చేయవచ్చు.

జీవితంలో జరిగిన చిన్న సంఘటన తీసుకొని ఎవరైనా ఇలా రాయవచ్చు. అయితే తీసుకున్న దాన్ని కొత్త కోణంలోంచి చూడాలి. లేదా కొత్త రకంగా చెప్పాలి. పాత సంఘటనల్ని, పాత పద్ధతిలోనే చెప్పే ఎవరిక్కావాలి.

చెప్పిందే చెప్పి, చెప్పిందే చెప్పి, మళ్లా చెప్పి కొంత మంది హరిదాసులు సైతం రక్తి కట్టిస్తారు. విన్నవాళ్లే విని, విన్నవాళ్లే విని, మళ్లా మళ్లా ఆనందించారంటే ఆ చెప్పడంలో గొప్పతనముందని మనం చెప్పుకోవాలి.




చెప్పే తీరు, తేటతెల్లంగా ఉండాలి. సూటిగా ఉండాలి. మన అమ్మమ్మలూ, నాయనమ్మలూ చెప్పగా మనం విన్న మొట్టమొదటి కథ ఒకటి తీసుకుందాం. "అనగనగా ఒక రాజు. ఆ రాజు కేడుగురు కొడుకులు. ఆ ఏడుగురు కొడుకులూ వేటకెళ్లి... ఈ కథ మీకూ తెలుసు కాబట్టి అంతా

రాయను. ఈ కథలో వున్న సుగుణమేమిటి? పాత్రల్ని ప్రవేశ పెట్టడంలో డొంకతిరుగుడు లేదు. తికమకలేదు. తెలిసిన పాత్రల ద్వారా తెలియని పాత్రల్ని కథకుడు ప్రవేశపెడు తున్నాడు. అదీ తేటతెల్లగా కథ చెప్పే తీరు.

ఈ ఏడు చేపల కథలోనే మరొక సుగుణముంది. అది- కొసమెరుపు. చివర చీమ చెప్పే సమాధానం మనకి నవ్వు పుట్టిస్తుంది. కథ అయి పోయిందనిపిస్తుంది. ప్రతి కథలోనూ ఈ గుణ ముండాలి. ప్రఖ్యాత కథానిక రచయిత 'ఓ హెన్రీ' చిట్టచివర తాను తిప్పదలిచే మలుపు మొట్టమొదట ఆలో చించుకొని కథ రాసేవాడట. మీరూ అలా ఆలోచించడం ఒక పద్ధతే.

అంతాన్ని ఆదిలోనే వూహించకపోయినా, మధ్యలో వూహించినా మంచిదే. కుంచాన్ని నిలువుగా కొలవడానికి వీల్లేకపోతే, అడ్డంగా కొలిచినా కొన్ని గింజలు నిలుస్తాయి. ఇందాకా మీకు ఉదాహరణ కింద కుక్క కథ చెప్పాను. అందులో కొంత అల్లగానే కొసమెరుపేమిటీ అని అవ్యక్తంగానే ఆలోచించాను. తనకి ఉపకారం చేసిన కుక్కపిల్లకి గుమాస్తా కృతజ్ఞత చెప్పడంతో కథ అంతం చేద్దామనుకున్నాను. ఇది మరీ రొటీనుగా ఉందని, అది అతని చెయ్యి కరిచిం దని చెప్పాను. ఇప్పుడు అనవసరంగా కుక్కపిల్ల విలన్ అయిపో యిందే అని నాకూ బాధ కలిగింది. కరిచిన కుక్కని ఎవడూ క్షమించడు. అందుకే గుమాస్తా దాన్ని కొట్టాడన్నాను. అది కారు కిందపడి చచ్చిపోయిందన్నాను. అప్పుడు గుమాస్తా ఏమను కున్నాడో మీరే ఊహించుకోండన్నాను. ఇప్పుడు పాఠకులు కూడా కథలో పాల్గొంటారు.

ఇలా అంచెలవారీగా ఆలోచించి కథ రాయడానికి మీరూ సిద్ధంగా ఉన్నారా? సరే మీతో కలిసి సహాయం చేస్తాను. కథావస్తువు నెంచుకున్నాక, క్రమాన్ని ఆలోచించు కున్నాక కాగితం మీద పెట్టడమే తరువాయి. కథ చెప్పడానికి భాష కావాలిగా. ఎలాంటి భాషలో చెప్పడం? మనకొచ్చినంత భాష లోనే ఎలా మాట్లాడుకుంటే అలా రాయవచ్చుననే




వరం గిడుగు రామమూర్తిగారి ధర్మమా అని లభిం చింది. దాన్ని సద్వినియోగం చేసు కుందాం.

"నిజం చెప్పడానికి మాటలు చాలు. అబద్ధ మాడడానికే మాటలకోసం వెతకాలి. అని (బహుశా) చలంగారు (కాబోలు) అన్నారు. తెలియని మాటలు ఉపయోగించవద్దు.

వాడిన మాట అక్కడ ఆ సందర్భంలో అవ సరమా కాదా అని కూడా ఆలోచించాలి. మాటల్ని తూచి వాడమన్నారు. మాటల్ని తూచడమెలాగ. 'అవేం ఘన, ద్రవ, వాయు పదార్థాలా తూచడా నికి...?' అనుకోవద్దు. మాటల్ని తూచి వాడగలిగిన వాడే సమర్థుడని చెప్పాలి. 'కీలెరిగి వాత, వీలెరిగి చేత' అన్నట్టు వాడినమాట అతికినట్టుండాలి. ఆ మాట వాక్యంలో ముందొచ్చినా, వెనకొచ్చినా పనికి రాదు. ఒక ఉదాహరణ చెప్తాను.






"సీతా! నిన్ను ప్రేమిస్తున్నాను.
నీవు నిరాకరిస్తే చచ్చిపోతాను."
ఆమె నిరాకరించింది.
అతడు చచ్చిపోయాడు,
అరవై ఏళ్ల తరువాత.

ఆఖర్నొస్తేనే జోకు. 'ఆమె నిరాకరించింది, అరవై ఏళ్ల తరువాత అతడు చచ్చిపోయాడు,' అన్నా మనుకోండి. గమ్మత్తేముంది?

ఇప్పుడు ఆంధ్రసచిత్ర వారపత్రిక సంపాదకులు తిరస్కరించిన ఒక కథలోంచి మరో ఉదాహరణ ఇస్తాను.

"ప్రేమ... ఈరోజులలో మరీ కేవలం యువతీ యువకులకు అది పర్యాయపదమయింది..."

పర్యాయపదంకాదు, ఊతపదమైంది అనాలి. రచయిత తాను వాడే మాట ఏమిటో ఆలోచించ కుండా వాడేయకూడదు.

తిరస్కరించిన కథలలోంచి ఎన్నైనా ఉదాహ రణలు ఇవ్వవచ్చు. అయితే కథలు ఎలా రాయాలో మీకు చెప్పదలచుకుయకన్నానుగాని, రాయకూడదో కాదు. అందుకే రాసే పద్ధతే చెప్తాను.

సరే! కథావస్తువు దొరికింది. భాష నిర్ణయించు కున్నాం. ఎత్తుగడ ఎలా చేయడం. ఇది గడ్డు సమస్యే. దీన్నే కృత్యాద్యవస్థ అంటారు. నేను మీకు చెప్పిన కుక్కపిల్ల కథే తీసుకుందాం. దీన్ని ఎక్కడైనా మొదలుపెట్టవచ్చు. గుమాస్తా పేరేమిటి పెడదాం? (గురునాథం అందాం) ఫైళ్లలో కాగితాలు పెట్టడంతో మొదలుపెడదామా? లేదా, రోడ్డు మీద కుక్కపిల్ల తిరుగుతూ ఉండడంతో మొదలెడదామా!

కథలో 'యూనిటీ ఆఫ్ టైం?' అనీ, 'యూనిటీ ఆఫ్ స్పేస్' అనీ రెండు ఉంటాయంటారు. వీటి గురించి ముందు ముందు తెలుసుకోవచ్చు. కథ ఆద్యంతాలలో ఏకత్వం కావాలన్నది ఒక లక్షణం. కథ రోడ్డు మీద మొదలెట్టి రోడ్డు మీద అంతం చెయ్యడం బాగుంటుంది. అందుచేత కుక్కపిల్లతోనే మొదలెడదాం.

రోడ్డుని వర్ణించుదామా! శుభం. అయితే ఒకటి జ్ఞాపకం పెట్టుకోండి. అనవసరపు వర్ణనలు మంచిది కాదు. చదివేవాళ్లకి విసుగూ, మనకి శ్రమ. నా చిన్నప్పుడో సుభాషితం చదివాను. ఇప్పటికీ మరిచి పోను. అదీ కథలు రాసేవాళ్లకి సలహాయే.

"గదిలో ఒక పిస్తోలు ఉందని కథలో చెప్తే, కథ అయిపోయేలోపున అది పేలాలి. లేకపోతే అది ఉ న్నట్టు చెప్పడం దండుగ," అని చెఖోవ్ (కాబోలు) చెప్పినట్టు నార్లవారు (బహుశా) రాశారు. ఎవరు చెప్పారో నేను మరిచిపోయినా చెప్పింది మరిచి పోలేదు.

రోడ్డుని వర్ణిస్తూ కార్లూ, సైకిళ్లూ చిత్తమొచ్చినట్టు పోతున్నాయి అని చెబ్దాం. ఏమంటే కొంతసేపు పోయాక మొదట సైకిల్ కిందా, తరువాత కారు కింద కుక్కపిల్ల పడుతుంది.

అయితే ఉత్తవర్ణన ఏం బాగుంటుంది. కొంచెం చమత్కారం కావాలి. "మహానగరంలో మనుష్యులు కార్లమీద పోతారు. కార్లూ మనుషులమీద పోతాయి," అందాం. ఎలా మొదలెట్టినా పాఠకు డిలో ఉత్సాహం కలిగి కుతూహలం కలిగేటట్లు మొదలెట్టాలి.



(జాన్‌పెన్ అనే) ఒక నవలా రచయిత (టెమ్టేషన్ అనే) ఒక నవల మొదలెట్టాడు. “నేను పుట్టడానికి ఆర్నెల్ల ముందునుంచీ, నన్ను చంపడానికి హత్యాప్రయత్నాలు జరిగాయి.”

ఈ ఎత్తుగడ ఎంత బాగుంది. కుతూహలం కలిగిస్తుంది. ఇంకో వాక్యంలో ఆ హత్యాప్రయత్నాలు చేసేది వాళ్ల అమ్మేనన్నాడు. మరికొంత కుతూహలం. ఒక సాంఘిక సమస్య, బోలెడంత పాత కథ అన్నీ వచ్చేశాయి. అయ్యోపాపం అని మొదటే అనిపిస్తుంది.

ఇటువంటి సెంటిమెంటుని కథ ఎత్తుగడలో ఈ రచయిత వాడితే చచ్చి, స్వర్గాన ఉన్న నారాయణ బాబు ఒక గేయం చివరలో చచ్చిపోయిన పురిటి కందు యొక్క గాజుకళ్లు, ‘మా అమ్మే చంపింది! మా అమ్మే చంపింది,’ అని నేరారోపణ చేస్తున్నట్టు వర్ణించాడు.

కథ మొదట్లో కుతూహలాన్నీ, చివర ఆలో చన్లనీ కలిగించాలి. మధ్యలో చెప్పేది రక్తికట్టిస్తూ చెప్పుకుపోవాలి.

ఈ మాత్రం కిటుకులు చెప్పాను కనుక ఇక మీరే ఆలోచించండి. రాయండి.

- రాసిన కథ పేజీకి ఒకప్రక్కనే రాయండి. ఇది పత్రికల వాళ్ల సౌకర్యం కోసం. (అబ్బే, రెండోప్రక్క వాళ్లేం రాసుకోరు.)
- రాసిన కథలో కామాలూ, ఫుల్‌స్టాపులూ మీరే పెట్టడం మంచిది. (సంపాదకుడు కాంపో జిషన్లు దిద్దే ఉపాధ్యాయుడు కాదు.)



- కథని ఈ కొస నుంచి ఆ కొసదాకా పొడుగ్గా రాసేయకండి. పేరాగ్రాఫులుండాలి. మరీ ఒక వాక్యం ఒక పేరాగ్రాఫు కింద వ్రాయకండి. (పేరాలుగా కథని ఎందుకు విభజించారో కూడా చెప్పమంటారా? అన్నీ చెప్పేస్తే అంతట మీరేం తెలుసుకుంటారు. పది మంచి కథలు చదివి ఊహించండి.)
- రాసిన కథని పత్రికలో అచ్చు వెయ్యడానికి మీరేం డబ్బు ఇవ్వక్కర్లేదు. మీ కథ వేసుకుంటే వాళ్లు మీకిస్తారు. (తృణం కాదు, పణం!) అందుచేత ‘మేమెంత డబ్బు కట్టాలి?’ అని ఉత్తరాలు రాయకండి.
- మీ కథ సంపాదకుడికి నచ్చకపోతే, అది అతడు బుట్టదాఖలా చేస్తాడు. మీకు తిరిగి పంపించే యాలంటే స్టాంపులు జతచేసి పంపండి. (ఎంత బరువుకి ఎన్ని స్టాంపులో తెలుసుకుని మరీ.)
- మీరు రాసిన కథ మీరే చదివి వినిపిస్తేగాని, తెలియని దస్తూరీలో రాయకండి. (ఒకానొక డాక్టరుగారు పెళ్లానికి ఉత్తరం రాశాడట. ఈ దస్తూరి తెలియక మందులషాపుకెళ్లి మందులు కట్టేఆణ్ణి చదవమందట. అతగాడు మనసులోనే చదువుకొని లోపలకెళ్లి ఒక మందు తీసుకొచ్చి, చేతిలోపెట్టి మూడు రూపాయలు ఖరీదన్నాడట!!)
- రాసిన కథ వెంటనే పత్రికలో పడకపోతే నిరుత్సాహపడకండి. మీ రచనలు ఎన్ని తిరిగి వచ్చేసినా బాధపడకండి. (ఆదిలో నా రచన లకూ అదే గతి పట్టింది. అప్పుడు తెగ బాధ పడినా, ఇప్పుడు సంతోషిస్తున్నాను. ఏమంటే అవి ఆనాడు అచ్చు పడితే వాటిని ఇవాళ నేనే చదువుకొని సిగ్గుపడతాను.)

***ఆరుద్రగారి వ్యాసం 1995 ఆగస్టు రచన సాహిత్యపత్రిక నుండి తీసుకొన్నది. ఇతర కొన్ని అభిప్రాయాలు వివిధ పుస్తకాల ముందుమాటల నుండి తీసుకున్నవి. ఈ కూర్పు అంతా కథా కార్యశాల విద్యార్థులకు ఉచితంగా అందజేయడం కోసమే. ఈయా రచయితలందరికీ కృతజ్ఞతలు.)***

కథ



# ఆ గదిలోనే...

యు. సత్యబాల సుశీలాదేవి

పిన్నమ్మ కొడుకు విమల్ బొమ్మలాక్కోగానే మాతృ సమక్షంలో తీర్పుకోరడానికి అమలా పరుగెత్తిందా గదిలోకే.

మొన్న ఈలాగే అరుస్తూ పరిగెత్తి వస్తే చూడమ్మా! ఇక్కడ నొప్పి కాదూ! అని అమ్మ చూపించగానే అల్లరంతా మానేసి తన చిన్ని చేతులో ఆమె ఫాలభాగమంటి, నొప్పా అమ్మా! ఇక్కలా! అంటూ గది నాలుగు వేపులా చూస్తూ కాస్సేపు నిలబడి మెల్లగా బయటికొచ్చేసిందా గదిలోంచే.

మొదటిసారి అమ్మ వళ్లో చెల్లిని చూసి బెదిరి చూస్తూ వెనక్కు తగ్గిందాగదిలోంచే.

చెల్లి పరిచయమయ్యాక గంటలకొద్దీ కబుర్లు చెప్పుకొంటూ చెల్లి చిన్న కాళ్లూ, బుల్లి చేతులూ, చిట్టి బొజ్జ, ముద్దులాడిందా గదిలోనే. తన ఏడురోజుల చెల్లి కోసం ఏడుస్తోన్న అమ్మను చూస్తూ, చెల్లేదమ్మా అంటూ కుమ్మేస్తూంటే, చెల్లి దేవుడి దగ్గరకెళ్లిందమ్మా అని కళ్లు తుడుచుకుంటూ వచ్చిన తండ్రికి ఎత్తుకోమని చేతులందించిందా గదిలోనే.

తరువాత మూడు రోజులకు నిద్రబోతూన్న అమ్మ చుట్టూ నాన్న, అత్త, పిన్ని అంతా ఏడుస్తోంటే తాను అమాయకంగా, ఆత్రంగా చూస్తూ దూరంగా నుంచుందా గదిలోనే.

అందరూ గోలగా ఏడుస్తోంటే అమ్మను పూలరథంలో పెట్టి తీసికెళ్లిన దృశ్యం చెమ్మగిల్లిన పెద్దకళ్లతో నిశ్చలంగా చూసిందా గదిలోంచే.

అమ్మ పడుకున్నా మంచం మీదపడి దొర్లుతూ అమ్మేదత్తా! అని కళ్లు నులుపుకుంటూ అడిగితే, అత్త వచ్చి కొంగుతో కళ్లొత్తుకుంటూ బలంన్నెత్తి కెళ్లిందా గదిలోంచే.

ఇప్పుడు అపరిమిత వేగంతో పరిగెత్తివచ్చిన తన పాదద్వయాన్ని హృదయవిదారక శూన్యదృశ్యం, హఠాత్తుగ బంధించేసిందా గదిలోనే.

గుక్క త్రిప్పుకోలేనంత బరువుగా తెచ్చిన విమల్ మీద చాడీలన్నీ గాలికెగిరిపోయి రిత్తహృదయం శూన్య మందిరాన్ని ప్రతిఘటించిందా గదిలోనే.

'అమ్మేదీ?' అని ఏడుపు మొగం పెట్టి బరువుగా అడుగులేసుకొంటూ ఇల్లంతా వెతికొచ్చేసి అందరూ అలసి నిద్రబోతూన్న ఆమధ్యాహ్న కాలంలో, నేలమీద బోర్ల పరుండి ఏడ్చిపడ్చి నిద్రించిందా గదిలోనే.

సాయింత్రానికి, నిప్పుసెగ జిమ్ముతూన్న అమల శరీరాన్ని అత్తవచ్చి బాధాకలితమైన నిట్టూర్పుతో మంచంమీద చేర్చిందాగదిలోనే.

మర్నాడు తీవ్రజ్వరంతో అమ్మేదీ అని పలవరిస్తూన్న అమలను శిథిలహృదయంతో వస్తుందమ్మా అని తండ్రి ఓదార్చిందా గదిలోనే.

'అమ్మేదీ' అనే ప్రణవనాదం ప్రతిధ్వనించిన నిశ్శబ్ద నిశీథంలో, నిశ్చలంగా జాలిచూపులు విదరాలుస్తోన్న నేత్రాలు, బ్రహ్మత్వమందిన యోగినివలె శాశ్వతకాలమునకు ముకుళించిన అమల పవిత్రశరీరమున్నదా గదిలోనే.

సుందరమందహాసం విరజిమ్ముతూండే అమలాయోగిని చిన్ని పెదవులు జపించిన అమ్మేదీయను పావనమంత్రము సర్వకాలముకు వినబడకుండబోయినదా గదిలోనే.

అహో! ఆగృహమేధికెంత హృదయవిదారక దృశ్యమా గది?


MEDICAL INSURANCE
FOR VISITORS TO USA
OUR SERVICES
USA VISITOR INSURANCE
INTERNATIONAL TRAVEL INSURANCE
SCHENGEN / EUROPE INSURANCE
TRIP CANCELLATION INSURANCE
INTERNATIONAL STUDENT INSURANCE
NEW IMMIGRANT INSURANCE
MURALI TALLURI
FOUNDER
+1 (512) 917-8686
murali@visitorsplaza.com
VISITORS PLAZA
Visitors Medical Insurance Experts
www.visitorsplaza.com | info@visitorsplaza.com
1.800.610.2567

# కొసరి పాటల కొసరాజు



***కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాలవంటి గేయాలు, తాత్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపదగీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.***

***కొసరాజు రాఘవయ్య గారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలిప్రవేశం, చాలా కాలానికి 'పెద్దమనుషులు ' సినిమాతో గానీ జరగలేదు. 'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజూ పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారి తీసాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు.***

***మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్ధంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణి చేశాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.***

## ◆ అనురాగం ◆ రాముడు భీముడు ◆ ప్రతిజ్ఞాపాలన

ఇంతకుమునుపు వ్యాసాల్లో చెప్పుకున్నట్టు ఒక సినిమాకు అన్ని పాటలు వ్రాసే అవకాశం కొసరాజుకు కలిగించిన సినిమా నమ్మినబంటు (1960).

ఆ సినిమాకు ఉన్న మరో ప్రత్యేకత - దగ్గుబాటి రామానాయుడుగారికి సినిమారంగంతో అనుబంధానికి అది నాంది కూడా.

రామానాయుడు తండ్రిగారు నమ్మినబంటు సినిమాకు ఒక భాగస్వామి. అందులో అక్కినేని తోలిన బండికి కట్టిన ఎడ్లజత వారివే. ఇందులో రామానాయుడు తెర మీద కూడా ఒక చిన్న పాత్రలో కనపడతారు.





అప్పటికి ఆయనకు సినిమాల్లోకి వచ్చే ఉద్దేశం లేకపోయినా, తర్వాత రోజుల్లో ఆయన చేసిన వ్యవసాయం, రైస్‌మిల్, ఇటుకల వ్యాపారం, ఇవేవీ నచ్చక చివరికి అనురూప వారి అనురాగం (1963) సినిమాలో భాగస్వామిగా చేరారు.

తర్వాత సంవత్సరం సురేష్ ప్రొడక్షన్స్ స్థాపించి రాముడు భీముడు (1964) సినిమాతో తొలి విజయాన్ని అందుకున్నారు.

ఎన్నో అవార్డులు, రివార్డులు, రికార్డులతో కూడిన ఐదు దశాబ్దాల సినీ జీవితంలో చరిత్ర సృష్టించిన మూవీ మొఘల్, దాదాసాహెబ్ ఫాల్కే విజేత రామానాయుడు సినిమాలకు కొసరాజు వ్రాసిన పాటల్లో ముఖ్యంగా ప్రస్తావించుకోవాల్సినవి మొదటి సినిమాల్లోనే వచ్చాయి.

## 2

అనురాగం సినిమాలో 'ఖుషి ఖుషిగా నాతో రావే ఇది హుషారు సమయము లేవే...' అన్న కొసరాజు గీతం




ఖుషి ఖుషీగా నాతో రావే
ఇది హుషారు సమయము లేవే ॥ఖుషి॥

ఓ జాని జాని జాలీగ పోదామే
ఖుషి ఖుషీకి సమయము లేవోయ్
ఇక హుషారుగ వెంట రావోయ్
ఓ సార్ సార్ జాలీగ జాలీగ పోదామోయ్ ॥ఖుషి॥

జాజిపూల తోటలో
సెలయేటి బాటలలో ॥జాజి॥

తోడు తోడుగా వేడి వేడిగా
ఇక సాగాలి సాగాలి సరదాలు ॥ఖుషి॥

అలా సరదాగా రాసి పారేసినట్టుంటుంది. ఈ పాటలో కొన్ని లైన్లు చూడండి.

ఇందులోనే ఒక ఎద్దు మీద పాట ఉంది. స్పష్టంగా కొసరాజు వ్రాశారు అనడానికి ఆధారం కనిపించక పోయినా, పాట పోకడ చూస్తే ఇది మరొకరిది కావటానికి వీలులేదు. ఈ పాట సాంతం బాగుంటుంది.

జాతైన యెద్దురా సై సై ఛలో
ఓహోహో రంజైన యెద్దురా రాజా ఛలో ॥జాతై॥

వరాలబుద్ధిరా దీని తస్సదియ్యా
బిరాన పోద్దిరా పైన చెయ్యి వెయ్యి ॥వరాల॥

షోకైన యెద్దురా చూస్తేను ముద్దురా
మాటాడు మనిషి కూడా దీనికింద రద్దురా ॥జాతై॥

కుప్పతొట్టి కనబడితే చెప్పకుండ ఆగు
ఔను దాటిపోదు మన టైము తెల్సుకోదు
మా లాయరంటె బొత్తిగా లెఖ్ఖే లేదు ॥జాతై॥

మెలేసి తోక కరచినా కదలదేమిరా
పడేసి ఎంత బాదినా లేవదేమిరా ॥మెలేసి॥

షోకైన యెద్దులే చేస్తేను ముద్దులే ॥షోకైన॥

మునిసిపాలిటీ యెద్దు పోసపోతిరా మొద్దు
చెప్పుకుంటే సిగ్గుచేటు రద్దీ చెయ్యవద్దు ॥జాతై॥

ఒక ఎద్దు గురించి అంత ముద్దుగా కొసరాజు మాత్రమే వ్రాయగలరు. మీద చేయి వేస్తే వేగం పెంచడం, తోక మెలేస్తే పరుగులు తీయడం ఎడ్ల బళ్లు తోలినవారికి అనుభవాలే. కుప్పతొట్టి కాడ చెప్పకనే ఆగే, గాడి తప్పకుండా తిరిగే గానుగెద్దు లాంటి మున్సిపాలిటీ ఎద్దు జీవితం కూడా హాస్య భరితంగా ఇందులో చూపించారు.

3

ఐదున్నర దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్న సురేష్ ప్రొడక్షన్స్ సంస్థకు శుభారంభం అందించిన సినిమా రాముడు భీముడు. ఇది నటరత్న ఎన్టీ రామారావు తొలిసారి ద్విపాత్రాభినయం చేసిన సినిమా. తర్వాత ఇతర భాషల్లోకి పునర్నిర్మించబడి తిరిగి తిరిగి స్వల్ప మార్పులతో *గంగ మంగ* (1973) గా తెలుగులోకి తిరిగి వచ్చిన ఈ జనరంజకమైన కథ వ్రాసినవారు డి.వి. నరసరాజుగారు.

పాటలు ఆయన సినీ జీవితంలోనే ఒక హైలైట్‌గా ఈరోజుకూ వసివాడకుండానే ఉన్నాయి.

వాటిలో శ్రీశ్రీ ఒక ప్రబోధ గీతం వ్రాయగా, నారాయణరెడ్డి మూడు యుగళ గీతాలు వ్రాశారు.

కొసరాజు నాలుగు పాటలు వ్రాశారు.

హాస్యగీతాలకు మకుటంలేని మహారాజు కొస రాజు వ్రాసిన మకుటాయమానమైన హాస్యగీతాల్లో మొదటి పది పాటల్లో ఉండే పాట 'సరదా సరదా సిగరెట్టు...'.

ఈ వ్యాసాల్లో అనేకసార్లు చూసినట్టు దీర్ఘమైన పాటలు కూడా ఇంకా ఉంటే బాగుండు అనిపించేలా వ్రాయటం కొసరాజు ప్రత్యేకత. అది ఇందులో కూడా కనబడుతుంది.

సిగిరెట్లు కాల్చే మగవాళ్లని వద్దని వారించే ఆడవాళ్లు జీవితంలో చుట్టూ కనపడే పాత్రలు.




అనురాగం సినిమాకు పనిచేసిన పెండ్యాల నాగేశ్వరరావుగారే రాముడు భీముడు సినిమాతో పాటు సురేష్ వారి తొలి సినిమాల్లో ఎక్కువ వాటికి సంగీతం చేశారు. రాముడు భీముడు సినిమాకు ఆయన చేసిన సహజమైన ఈ సన్నివేశానికి పోటాపోటీగా వినోదంగా వాళ్లు విసురుకునే వాగ్బాణాలు, పెండ్యాల సంగీతం, మాధవపెద్ది జమునారాణి గానం, ద్వంద్వసమాసం లాంటి 'రేలంగిగిరిజ' జంట అదనపు ఆకర్షణలు.



సరదా సరదా సిగిరెట్టూ
ఇది దొరల్ తాగు బల్ సిగిరెట్టూ
పట్టుబట్టి ఒక దమ్ము లాగితే
స్వర్గానికె యిది తొలి మెట్టు ॥సరదా॥

కంపుగొట్టు యీ సిగిరెట్టు
దీన్ని కాల్చకోయీ నాపై ఒట్టు
కడుపునిండునా కాలు నిండునా
వదలిపెట్టవోయ్ నీ పట్టు

ఈ సిగిరెట్టుతో ఆంజనేయుడూ
లంకాదహనం చేశాడూ

ఎవడో కోతలు కోశాడూ

ఈ పొగతోటీ గుప్పు గుప్పునా
మేఘాలు సృష్టించవచ్చూ

మీసాలు కాల్చుకోవచ్చూ
ఊపిరితిత్తుల క్యాన్సరు కిదియే
కారణమన్నారు డాక్టర్లూ

కాదన్నారులే పెద్ద యాక్టర్లూ

పసరు లేరుకొని కఫము చేరుకొని
ఉసురు వేయు పొమ్మన్నారూ

దద్దమ్మలు అది విన్నారూ
పక్కనున్నవాళ్లీ సువాసనకు
ముక్కులు ఎగరేస్తారు
నీ వెరుగవు దీని హుషారు

ధియేటర్లలో పొగ ద్రాగడమే నిషేధించినారందుకే

కలెక్షన్లు లేవందుకే
కవిత్వానికి సిగిరెట్టు కాఫీకే యిది తోబుట్టు

పైత్యానికి యీ సిగిరెట్టూ
బడాయిక్రిందా జమకట్టూ

అందానికి సిగిరెట్టు ఆలోచనలను గిలకొట్టు

పని లేకుంటే సిగిరెట్టూ తిని కూర్చుంటే పొగపట్టూ

రవ్వలు రాల్చే రాకెట్టూ రంగు రంగులా ప్యాకెట్టూ

కొంపులు గాల్చే సిగిరెట్టూ
దీని గొప్ప చెప్ప చీదరబుట్టూ

అన్నీ వేదాల్లో ఉన్నాయనే మనవారి నైజానికి తగ్గట్టు, సిగరెట్టు రామాయణ కాలానికి లంకా దహనానికి అన్వయించడం, క్యాన్సర్ కారకం అని తెలిసినా లెక్కలేనితనం, సిగరెట్లను మగతనానికి చిహ్నంగా పేరు మోసిన తారల వాణిజ్య ప్రకటనలు (ఉదా: మార్ల్‌బొరో మాన్), సినిమాహాళ్లలో పొగ త్రాగరాదు అన్న నిషేధం, కాఫీ సిగరెట్ల పట్ల కవి కుమారులకు ఉన్న మక్కువ, అందమైన పాకెట్లు (పల్లెటూళ్లలో ఖాళీ సిగిరెట్ పాకెట్లను మగపిల్లలు సేకరించి దాచుకునేవారు), అజాగ్రత్తగా విసిరేసిన సిగిరెట్ల వల్ల వేసవిలో అగ్ని ప్రమాదాలు,

ఇవేవీ కొసరాజు నిశిత దృష్టి నుండి తప్పించుకోలేదు.

ఈ సినిమాలో రేలంగిది నాటకాలు వేసే పాత్ర. కాదన్నారులే పెద్ద యాక్టర్లు అనటంలో పాత్ర పూర్వాపరాలు కూడా స్ఫురిస్తాయి.

పల్లవి, మూడు చరణాలు, మళ్లీ అవి చాలనట్టు క్లైమాక్స్ లాగా నాలుగో చరణాన్ని పొడిగించి, రచనను మరో మెట్టు ఎక్కించి, ముగించిన పద్ధతి ఖండ కావ్యాల శిల్పాన్ని గుర్తుచేస్తుంది. తనకు మాత్రమే సాధ్యమైన రీతిలో, తీసుకున్న వస్తువుకున్న అన్ని కోణాలను ఒడిసిపడుతూ కొసరాజు వ్రాసిన ఈ సిగిరెట్ పాట, మునుపు చూసిన ఇల్లరికం పాట, పేకాట పాటలకు సరితూగుతుంది.

### 4



రమణారెడ్డి, రేలంగి మామా అల్లుళ్లు కావడం, ఒకరినొకరు తిప్పలు పెట్టుకోవటం, ప్రేక్షకులకు వినోదాన్నివ్వడం, అనేక సంవత్సరాల బాక్సాఫీస్ సూత్రం.

ఉద్యోగం లేదని వేధించే మామ పోరు పడలేక ఉద్యోగం ఉందని చెప్పి, తన స్నేహితుడినే యజమానిగా పరిచయం చేయటానికి అల్లుడు వేసిన పథకం బెడిసికొట్టి, మామ అల్లుడిని తన్ని తగిలేసే సన్నివేశానికి కొసరాజు వ్రాసిన 'తగునా ఇది మామ...' జనం మెచ్చిన నాటక గీతాల బాణీలో సాగుతుంది.

తగునా ఇది మామా... తమరే ఇటు బల్క నగున
తగునా ఇది మామా...
నిగమ మార్గములు తెలిసిన నీవే ఇటులనదగునా...
తగునా ఇది మామా

అల్లుడనగనెవడు... మీ అమ్మాయికి మగడూ
అల్లుడనగనెవడు... మీ అమ్మాయికి మగడూ
నీవు కాళ్లు కడిగి కన్యాదానము చేసిన ఘనుడు
ఆ ఘనుని మీద అలుక బూన ఏటికి చీటికి మాటికి
॥తగునా॥

ఫో.. ఫో... ర... ఫామ్మికన్....
ఫోఫోర ఫామ్మికన్... నా గృహమ్మునకు భోజనమ్మునకు
ఇక రా వలదు... రా తగదు...
ఛీ పో ఫో.. ఫో.. ర.. ఫామ్మికన్
అరెరే ఎంతటి మోసగాడవుర...నాకే టోపీ వేసినావుర
అరెరే ఎంతటి మోసగాడవుర... నాకే టోపీ వేసినావుర

నీ సాహసము పరిహాసము... నీ సాహసము పరిహాసము
నిర్భాగ్యుల తోటి సహవాసము
సహించను క్షమించను... యోచించను నీ మాటన్
వచ్చిన బాటన్ పట్టుము... వేగన్ ఫో.. ఫో... ర ఫామ్మికన్
॥ఫోఫోర॥

కొడుకులు లేనందుకు తల కొరివి బెట్టువాడనే...
నీకు కొరివి బెట్టువాడనే
డైరెక్టుగ స్వర్గానికి చీటి నిచ్చువాడనే
తల్లి లేని పిల్ల ఉసురు తగలదె ఒంటిగ ఉంచగ
॥తగునా॥

అరె... ఊరికెల్ల మొనగాడినే
అరె... ఊరికెల్ల మొనగాడినే...
పెద్ద మిల్లు కెల్ల యజమానినే...
నీ డాబూసరి బలే బిత్తరి
నీ డాబూసరి బలే బిత్తరి... నిజమేనని నమ్మితి పోకిరి
దురాత్ముడా... దుష్టాత్ముడా... గర్వాత్ముడా... నీచుడా
ఇపుడె తెలిసెన్ నీ కథ ఎల్లన్... ఫో...ఫో... ర ఫామ్మికన్
ఫోఫోర ఫామ్మికన్ నా గృహమ్మునకు భోజనమ్మునకు
ఇక రా వలదు రా తగదు ఛీ ఫో ఫో



కల్లబొల్లి ఏడుపులు ఏడుస్తూ మధ్యలో ఎత్తి పొడుస్తూ కిలాడీ అల్లుడు పాడే చరణాలు, మామ ధాటిగా వేసే వీరంగానికి వ్రాసిన పద్ధతి, హాస్యభరితమైన కావ్యభాష ఇందులో గమనించదగ్గవి. బిత్తరి అన్న మాటకు అబద్ధం అని అర్థం ఉంది.

కథవశాత్తు మామని తీసేసి ఆయన ఉద్యోగం అల్లుడికి ఇస్తారు. ఓడలు బళ్లు బళ్లు ఓడలు అయిన తర్వాత పాత్రలని తిరగేసి మరో చక్కని కొనసాగింపు పాట వ్రాశారు కొసరాజు.

ఇందులో వాడిన అల్లాటప్పు అన్న మాట పనికి మాలిన అన్న అర్థంలో నా చిన్నతనంలో మా తాతగారి వయసువాళ్లు వాడేవారు. తోలుబొమ్మలాటల్లో హాస్య పాత్ర అల్లాట అప్పయ్య నుండి ఇది వచ్చిందిట.

## 5

రాముడు భీముడు సినిమాకు కొసరాజు వ్రాసిన నాలుగోపాట దేశమ్ము మారిందోయ్ కాలమ్ము మారిందోయ్...

రామారావు, ఎల్.విజయలక్ష్మి బృందం మీద నాగార్జున సాగర్ ఆనకట్ట నిర్మాణం నేపథ్యంలో చిత్రీకరించిన ఈ పాట



పల్లవి 'దేశమ్ము మారిందోయ్ కాలమ్ము మారిందోయ్...' అని వినగానే గుండె ఉప్పొంగుతుంది.

దేశమ్ము మారిందోయ్..
కాలమ్ము మారిందోయ్ ॥దేశమ్ము॥
కష్టాలు తీరేనోయ్...
సుఖాలు నీవేనోయ్ ॥కష్టాలు॥
దేశమ్ము మారిందోయ్...
కాలమ్ము మారిందోయ్

కొండలు కొట్టి... కొట్టి
డ్యాములు కట్టీ... కట్టి
నీళ్లను మలిపి... మలిపి
చేలను తడిపి... తడిపి
కురిసే చక్కని రోజు
మనకు వస్తుందోయ్ వస్తుంది ॥దేశమ్ము॥

కండల్ని కరగదీయి... బండల్ని విసరివెయ్యి...
నీదేలె పైచేయి ॥కండల్ని॥
భాగ్యాలు పండునోయి... వాకళ్లు నిండునోయి
సిరులు చిందునోయి... ఆశలు అందునోయి
సిరులు చిందునోయి... ఆశలు అందునోయి
చేయి చేయి కలపాలి రావయా... బావయ్యా
॥దేశమ్ము॥

గ్రామాల బాగుచెయ్యి... దీపాల వెలుగునియ్యి...
జేజేలు నీకోయి ॥గ్రామాల॥
చిట్టి చీమలన్ని పెద్ద పుట్ట పెట్టు హలా హల
ఎందరో తమ రక్తాన్ని చిందించిరి హలా హల
ఆక్రమాలకు అసూయలకు ఆనకట్ట ఇదే ఇదే
త్యాగమంటె ఇదే ఇదే... ఇదే ఇదే ఇదే ఇదే
ఐకమత్యమిదే ఇదే... ఇదే ఇదే ఇదే ఇదే
అనుభవమ్ము నీదేనోయి...
ఆనందం నీదేనోయి ॥అనుభవమ్ము॥
నిజమౌ శ్రమజీవివంటే...
నీవేనోయ్ నీవేనోయ్ ॥దేశమ్ము॥

ఆనకట్ట నిర్మించే శ్రమజీవుల పరిశ్రమ ప్రతిబింబించేలా కండల్ని కరగదియ్యి, బండల్ని విసిరెయ్యి, గ్రామాల బాగు చెయ్యి, దీపాల వెలుగునియ్యి అన్నప్పుడు ఒక్క ఆఖరి అక్షరాన్ని మాత్రం బృందంతో అనిపించి పెండ్యాల చేసిన ప్రయోగం కొసరాజు సాహిత్యంతో వన్నెకెక్కింది.

**6**

సురేష్ ప్రొడక్షన్స్ వారి రెండో చిత్రం ప్రతిజ్ఞా పాలన (1965). ఈ సినిమాకుగాను కొసరాజు హాస్యజంట పద్మనాభం, బాలకృష్ణల కోసం 'చకచక జమ్‌జమ్ జయం మనదిరా సంగడి వట్టి చేతులతొ తిరిగొస్తే మన సిగ్గు చితుకురా లంగడి...' అనే తమాషా పాట వ్రాశారు.

చకచక ఝుంఝుం జయం మందిరా సంగడీ
వట్టిచేతులతో తిరిగొస్తే మన సిగ్గుచితుకురా లంగడీ
తార రార రం పం రార రార రం
దేవలోకమున పుట్టినవాళ్లం
దేవేంద్రుడికి దగ్గరవాళ్లం
ఆడదానికై అవస్థ పడి పడి
కోడై కూసిన కోనవాళ్లం ॥చక॥
భూలోకాన్ని గాలిస్తాం
భువరోకమును జల్లిస్తాం
సిలకజుట్టు వాడగ పడుదాకా
పాతాళాన్ని తవ్వి తీస్తాం ॥చక॥
అక్కడ చక్కని చుక్కలు వుంటే
అప్పటికప్పుడు ఏంజేస్తాం
వచ్చిన సంగతి అవతలబెట్టి
చెప్పకుండా పై చెయ్యి వేస్తాం ॥చక॥
పక్కన వున్నా మగ పురుగులు
మన పనిబట్టిస్తే ఏమవుతాం
యక్షుల మాటను పక్షుల్లాగా
ఎగిరి స్వర్గమున కూలబడతాం ॥చక॥



సంగడి అంటే జతగాడు. లంగడు అంటే ఆడవారి వెంటపడేవాడు. ఈ రెండు లక్షణాలూ పాటలో వినోదభరితంగా చిత్రించారు కొసరాజు. కోడై కూయటం అన్న మాటను మార్చి అందంగా ప్రయోగించడం, ఆడపిల్లలను వేధిస్తే పక్కనున్న మగవాళ్లు తగాదాకొస్తే ఎలా పారిపోవాలో అని ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవటం, సరదా మాటలతో శబ్దాలతో మొత్తం పాట చదవినా బాగుంటుంది.

ఇవిగాక మాస్టర్ వేణు సంగీతం పిఠాపురం మాధవపెద్ది గానం- వింటానికి చూడ్డానికికూడా బాగుండే పాట. కేవలం ఒక హాస్యగీతం కోసం కొసరాజు కలాన్ని వినియోగించుకున్న అనేక సినిమాలలో ఇదొక మరుగున పడ్డ మంచి పాట.

ప్రతిజ్ఞాపాలన తర్వాత వచ్చిన సురేష్ ప్రొడక్షన్స్ వారి శ్రీకృష్ణ తులాభారం (1966) చిత్రం కోసం కూడా కొసరాజు ఒకే హాస్యగీతం 'ఎందుకే నామీద నీకు ఇంత కోపం...' వ్రాసారు.

1967లో వచ్చిన స్త్రీ జన్మ సినిమాలో 'వెడలె సింహబలుడు అరివీర భయంకరుడు మచ్చెకంటు లెల్ల వలచి మెచ్చెడు నవమన్మధుడు...' అన్న వీధిభాగవతం కొసరాజు రచనే. నవరాత్రి సినిమాలోని వీధి భాగవతంను పోలి ఉండే ఈ సైరంధ్రీ కీచక సంవాదం బాగుంటుంది.

ఆ తర్వాత రామానాయుడు సినిమాల్లో కొసరాజు పాటలు అక్కడక్కడా ఉన్నా పెద్దగా చెప్పుకోదగ్గ పాటలు కనపడవు.

(సశేషం)







## To Advertise in the

# MATRIMONIALS SECTION

## on the TANA Website

**Rates:**

$100 for placement of a 500 character (including spaces) advertisement for 6 months on the web site; $50 renewal for the same period. There would be an additional charge of $1 for each additional word. We reserve the right to refuse the ad or make changes to suit the web site style. Please provide your name, mailing address and/or phone # for our communication. This information will be kept confidential. TANA will assign a TMS # to each advertisement. Confidentiality guaranteed.

**To place the Advertisement:**

Mail your advertisement along with a check (payable to **TANA**) to the following address:
**TANA Patrika Matrimonials; P.O.Box # 627, Hines, IL 60141**
Or (faster method)
Pay online through the link : www.tana.org/donate . Choose Patrika Matrimonial from the drop down menu. Please give the matrimonial ad you want us to post in Comments section or email to: Pellipandiri@tana.org

If you have any questions, please contact the Chairman of the TANA Matrimonials Committee:
**Jagadish Kanuru**, **Phone# 630-212-7792; Email: pellipandiri@tana.org**
*Please note that TANA Patrika will not be sent to all advertisers automatically. It will be mailed to our members only. Please become a life member at www.tana.org/signup to receive TANA Patrika regularly.*

## TANA PATRIKA ADVERTISEMENT TARIFFS

| | Single Insert | 6 Months | 1 Year | 2 Years |
|---|---|---|---|---|
| Back Cover | N/A | N/A | N/A | N/A |
| Inside Front cover | N/A | N/A | N/A | N/A |
| Inside Back cover | 750 | 2000 | 2500 | 3500 |
| Single Page - Color | 500 | 1500 | 1800 | 2500 |
| 1/2 Page color | 300 | 900 | 1300 | 1600 |

***Reach more than 20,000 Telugu families!***
***Advertise in TANA Patrika!***

# TANA MATRIMONIALS - DECEMBER 2017



[TMS F377] Telugu Kamma parents seeking alliance for their younger daughter,27 years,5'5 tall working as a Senior Analyst at Ernst & Young. She completed her Masters in Management Information systems in USA. Parents are looking for a qualified boy with good ethical values. For further information please contact elder sister in USA(contact #): 970-623-2227/ India(Father contact #) : +91 9393489014 and email is sivasankaraprasad.koduru@gmail.com [2w010120]

[TMS F378] Well educated telugu arya vysya family from India is seeking an alliance for their 29 yr old daughter. She is 5'5", wheatish, friendly, attractive, post graduate with MBA+BPharma from a reputed B School. Employed as a business dev manager in an MNC in India with international travel and work exp. Brother, Sis-in-law (both PhDs) are in US. Father is a general manager at a govt. firm, mother is a home maker. Looking for a well-educated groom (29-33 yrs) settled in US. Please contact for details: saikiranchaluvadi@gmail.com [2w020120]

[TMS F379] Well settled Kamma Parents from USA seeking alliance for their Physician daughter. She was born in India and raised in US from 12th year with strong family values, speaks Telugu at home. She is 5'6", friendly and attractive. She is highly accomplished, career oriented hard-working person. Looking for Professional Kamma Groom, US citizen between 30-33 yrs. with strong family values. Please contact uvtanamatrimony@gmail.com [2w020320]

[TMS F380] Well settled Kamma Parents from India seeking alliance for their Physician daughter 28 years,fair,5'4", currently doing internal medicine residency in USA. Looking for Professional Kamma Physician Groom residing in USA. Please contact rmtrue20@gmail.com [2w041920]

[TMS F381] Well settled US Kamma parents are seeking alliance for their physician daughter, 28 year old, 5'6" tall, born and educated in USA, currently doing 1st year fellowship. She is attractive with a good blend of Indian family values and American upbringing. Looking for a Physician/Lawyer, born/raised in the USA with good family values. Please contact 90latharao@gmail.com [2w042120]

[TMS F382] Well to do Telugu Brahmin parents from Hyderabad seek alliance for their 37 years 5'1" fair, attractive Engineer divorcee daughter permanent resident in California. Born and brought up in India. Did MS in US. She is sociable and of liberal views. Looking for a well-qualified employed and good looking permanent resident groom between 37-40 years. +91 9246806271(what's app); e-mail: dr_raobns@yahoo.co.in [072020]

[TMS F383] Telugu Kamma parents are seeking alliance for their daughter working in AP India 5'4" good looking, CA(India) Telugu speaking, divorcee no kids, without any encumbrances, Can relocate. Looking for Professional, family-oriented guys between 45 & 55. Caste no bar. vfbook77@gmail.com [072020]

[TMS F384] Parents looking for a kamma physician groom for their physician daughter, 34 years old, born and brought up in the USA and currently working as an internist in the southern state. For further information, please contact us at jabilli1950@gmail.com [080120]

[TMS F385] Brahmin sister is seeking matrimonial alliances for her two sisters - one is 80 born with MCA and the other is 88 born with B.Tech (both are never married) Staying in India. She is seeking for brahmin niyogi telugu software professionals settled in USA/ UK/Canada (except for koundinyasa gothram). p_potturi@yahoo.com.[080520]



[TMS M643] Telugu Brahmin, vegetarian parents settled in Midwest, looking for lovely bride for 34-year-old 6'2" fair and handsome physician son born and bought up in U.S. Prefer a girl settled in U.S and in medical field. Please contact parents with details at mapellikoduku@gmail.com [1w042219]

[TMS M644] A well-to-do and very affluent Kamma family settled in Midwestern United States is seeking alliance for their 27 yr old, 172cm, medium built, intelligent, well-mannered son, who won many academic & sports awards at state and national level. Earned three degrees, B.S. (Computer Science), B.S. (Mathematics) & M.Eng (Computer Science) from highly prestigious Massachusetts Institute of Technology (MIT). He is well settled with a own house in San Francisco Bay Area and is working as a Software Engineer with one of the biggest software companies in the world. He is a citizen of United States, Canada and also has OCI. Parents are seeking a fair looking well educated Kamma girl who grew-up with traditional family values. Please contact with confidence. PNRR789@yahoo.com [0w061519]

[TMS M645] Hindu Brahmin parents from India seeking alliance for their 35 year old well settled, 5'7", fair divorced US citizen son, staying in Maryland. They are seeking alliance from Brahmin family, a previously unmarried girl with good values around the age of 30 years. For full details contact sai_yel@yahoo.com/ venyel238 @gmail.com(91+9848378021/1+ 5712744745). [2w071819]

[TMS M646] Well Settled US Kamma parents seek alliance for their good-looking son born on Sep-26-1993, 5'8" US citizen. He was born in India and raised in US from 8th year with strong family values, speaks Telugu at home. He is highly accomplished, career oriented hard-working person and also, he is supportive and more responsible. He finished Pharm D and Fellowship in Medical Affairs and now working as a Manager in Alnylam Biotech company. Looking for beautiful Kamma well-educated and career-oriented bride raised in US [2w110719]

[TMS M647] Well Settled US Kamma parents seeking alliance for their son born on Jan 1990, 5'8" US citizen. He finished his MD and currently is doing his second year residency in Internal Medicine. Looking for a physician girl, born and raised or staying in the US. If you are interested, please contact us at bkPelli7@gmail.com or 913 305 0595 [2w112419]

[TMS M648] Well accomplished, good looking and fit Kamma male living in SF Bay Area seeking alliance. . Finished MBA from top business school (Wharton) and is currently working as a Product Manager at Google. Undergrad from IIT Madras. Ambitious and determined to be a senior tech executive/entrepreneur in the US in the long term. Espouses western liberal values but with a strong belief that family is at the heart of everything. Born 06-Oct-89. Height 5'9.5". Raised in India with strong family values and good relations with extended family. Parents are public sector employees and believe in hard work, humility and perseverance. Looking for a well educated, independent woman who views marriage as an equal partnership. Prefers Kamma community but open to all Telugu families. Open to both Indian/ US raised women. Please write to kanneganti89 @gmail.com or call +1-929-281-5168 [2w091620].

# ఫిబ్రవరిలో జోష్ లేదు అంత బ్యాడ్డూ కాదు!

***2020...* తీసుకొచ్చిన జోష్ అంతా ఇంతా కాదు. రెండు కళ్ళు చెదిరే హిట్స్ ... 'అల వైకుంఠపురంలో', 'సరిలేరు నీకెవ్వరు'తో తెలుగుసినిమాకి ఒక కొత్త కళ వచ్చింది. సంక్రాంతి సందడి ముగిసిన తర్వాత కూడా టాలీవుడ్ లో అదే ఊపు కనిపించింది. ఫిబ్రవరిలో కూడా ఆ సందడి అలానే కొనసాగింది. దీనికి కారణం భీష్మ సినిమా. అంచనాలతో వచ్చిన ఈ సినిమా హిట్టవ్వగా.. సేమ్ అంచనాలతో వచ్చిన మరికొన్ని సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. ఫిబ్రవరి బాక్సాఫీస్ రివ్యూ చూద్దాం.**



శ్రీ అట్లూరి జలపతి

ఫిబ్రవరి ఫస్ట్ వీక్‌లో సవారి, 3 మంకీస్, డిగ్రీ కాలేజ్, జాను, స్టాలిన్ సినిమాలు వచ్చాయి. వీటిలో జాను మాత్రమే కొంత అట్రాక్ట్ చెయ్యగలిగింది. మిగతావన్నీ ఇలా వచ్చి అలా వెళ్లిపోయాయి. అయితే జాను సినిమా కూడా హిట్ కాదు. సమంత, శర్వానంద్ నటించిన సినిమా కావడంతో సినిమా రిలీజ్‌కి ముందు చాలా సందడి చేసింది. తమిళంలో ఒక సంచలనం రేపిన ప్రేమకథాచిత్రం 96కి రీమేక్‌గా వచ్చింది జాను. తమిళనాట మినీ క్లాసిక్ అని పేరు తెచ్చుకొంది... 96. అలాంటి సినిమాని రీమేక్ చేస్తే... ఎవడూ చూడడు అని సమంత గతంలో ట్వీట్ చేసింది. ఎందుకంటే... త్రిషలా ఎవరు మేజిక్ చెయ్య లేరు అనేది ఆమె అభిప్రాయం. అయితే, ఆ సినిమాని దిల్ రాజు బాగా ప్రేమించారు. ఎందరు వద్దు అని చెప్పినా... పట్టుబట్టి తెలుగులో పునర్ నిర్మించారు. వేరే దర్శకుడు రీమేక్ చేస్తే ఒరిజినల్ సినిమా ఫీల్ రాదు అని తమిళ దర్శకుడు ప్రేమ్‌కుమార్‌కే బాధ్యతలు అప్పగించారు. సమంతనే హీరోయిన్‌గా తీసుకున్నారు.

తెలుగు వెర్షన్‌కి కూడా అన్ని కుదిరాయని అన్నారు క్రిటిక్స్. తమిళ్ అంత గొప్పగా లేకపోయినా తెలుగులో అయితే చెడగొట్టలేదు అన్నారు అది, ఇది రెండూ చూసిన వారు. కానీ ఎందుకో జనమే థియేటర్ల

వైపు చూపు వెయ్యలేదు. తెలుగునాటే కాదు... అమెరికాలోనూ దారుణంగా పరాజయం అయింది. సమంత మేజిక్ బాక్స్ ఆఫీస్ వద్ద పని చెయ్యలేదు. ఈ సినిమా వల్ల బాగా నష్టపోయింది డిస్ట్రిబ్యూటర్లు కాదు శర్వానంద్. నిజానికి ఈ మూవీ చెయ్యడం అతనికి ఇష్టంలేదు. తెలుగులో వర్కవుట్ కాదని భావించాడు. అయితే దిల్‌రాజు మాట గుడ్డిగా నమ్మి చేశాడు. మరో శతమానం భవతి అవుతుందనుకొని ఆశపడ్డాడు. కానీ బాక్సాఫీస్ వద్ద అది మరో రణరంగం అయింది. వరుసగా మూడు అపజయాలతో శర్వానంద్ పూర్తిగా డల్లయ్యాడు.

## సవారి... చతికలా

జాను తర్వాత వచ్చిన సినిమాల్లో సవారి సినిమా గురించి చెప్పుకోవాలి. ఈ సినిమాని ప్రత్యేకంగా అమెరికా ప్రేక్షకుల కోసమే తీశామని మేకర్స్ ప్రచారం చేసుకున్నారు. సినిమాని ఇండియాలో ఒకట్రెండు థియేటర్లలో తప్ప పెద్దగా రిలీజ్ చెయ్యలేదు. అమెరికాలో గ్రాండ్‌గా ప్రీమియర్స్ నిర్వహించారు. సినిమా పరమ బోరింగ్‌గా ఉందని చూసిన క్రిటిక్స్ తేల్చారు. అమెరికాలో కూడా డాలర్లు పెద్దగా రాల్లేదు.





## దేవరకొండ గాలి తీసిన లవర్

ఇక వాలంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి రెండో వారంలో 4 సినిమాలొచ్చాయి. వీటిలో విజయ్ దేవరకొండ నటించిన వరల్డ్ ఫేమస్ లవర్ ఒకటి. వరల్డ్ ఫేమస్ లవర్ సినిమాపై ఇండస్ట్రీలో పెద్దగా అంచనాలు లేవు. ఎందుకంటే... ఈ మూవీని చాలాసార్లు రీ షూట్ చేశారు. కానీ విజయ్ దేవరకొండ చివరి నిమిషంలో సినిమాకి చేసిన ప్రమోషన్ వల్ల హైప్ వచ్చింది. అంతకుముందు... డియర్ కామ్రేడ్ ఫ్లాప్. నిర్మాతగా తీసిన మీకు మాత్రమే చెపుతా రిజల్ట్ కూడా సేమ్. టాప్ రేంజ్ లో దూసుకుపోతున్న విజయ్ దేవరకొండ కెరీర్ ఒక్కసారిగా తలకిందులు అయింది. వరల్డ్ ఫేమస్ లవర్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను అందుకోలేక పోయింది. దేవరకొండ కెరీర్‌లో మరో ఫ్లాప్ మూవీగా నిలిచింది. కెరీర్‌ని మరింతగా ఇబ్బందుల్లోకి నెట్టింది.

విజయ్ దేవరకొండ మళ్లీ తన సత్తాని ఫ్రెష్‌గా నిరూపించుకోవాల్సిన పరిస్థితి.

ఈ మూవీతో పాటు వచ్చిన *ఒక చిన్న విరామం*, *లైఫ్ అనుభవించు రాజా*, *శివ 143* అనే సినిమాలు కూడా విడుదల అయ్యాయి. అలాంటి సినిమాలు కూడా వచ్చాయా అనే డౌట్ వస్తోందా? అది అంతే...



ప్రతి నెలలో కొన్ని అలాంటివి వస్తుంటాయి... పోతూ ఉంటాయి. తీసిన వారి కుటుంబసభ్యులందరికి కూడా వాటి గురించి ఐడియా ఉండదు. ఆ బాపతు ఇవి.

## భీష్మ... హిట్ కానీ...

ఇక ఫిబ్రవరి మూడో వారంలో భీష్మ వచ్చింది. నితిన్-రష్మిక హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా హిట్టయింది. వెంకీ కుడుముల డైరక్ట్ చేసిన ఈ సినిమా న్యూ ఇయర్‌లో నితిన్ ఊపిరి పీల్చు కునేలా చేసింది.

భీష్మ తొలి మూడురోజుల కలెక్షన్ చూసిన వారంతా ఇది మరో బ్లాక్‌బస్టర్ ఈ ఏడాది అను కున్నారు. అలా వచ్చాయి మొదటి మూడు రోజుల వసూళ్లు. అయితే, పరీక్షల కాలం కావడంతో... ఆ తర్వాత ఊపు తగ్గింది. బ్లాక్ బస్టర్ కావాల్సిన మూవీ 'సూపర్ హిట్' రేంజ్‌తో సరిపెట్టింది. అయితే, ఇది నితిన్‌కి రైట్ టైంలో వచ్చిన విజయం. అ ఆ తర్వాత అసలు విజయమే లేని నితిన్‌ని అపజయాల అపకీర్తి నుంచి బయటపడేసింది. నితిన్ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నాడు. పెళ్లికి ముందు ఆనందంగా ఉ ండేలా చేసింది ఈ భీష్మ సింగల్ ఫరెవర్ మూవీ. రష్మికని మంచి స్టార్‌గా నిలబెట్టింది.

## ప్రెషర్ కుక్కర్‌లో ఉడకలేదు

ఈ సినిమాతో పాటు వచ్చిన ప్రెషర్ కుక్కర్, వలయం, చీమ ప్రేమ మధ్యలో భామ సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. ప్రెషర్ కుక్కర్ కాన్సెప్ట్ బాగుంది అని పేరు తెచ్చుకొంది కానీ కథనం వీక్‌గా ఉండడం మైనస్ అయింది. జనం కూడా ఈ మూవీ వైపు చూపు వెయ్యలేదు.

## హిట్... హిట్ కాదు ఫ్లాప్ కాదు

ఇక ఫిబ్రవరి లాస్ట్ వీక్‌లో వచ్చిన హిట్ సినిమా హిట్. నాని నిర్మాతగా విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన ఈ సినిమా బ్రేక్ ఈవెన్ సాధించింది. అంటే లాభం లేదు, నష్టం లేదు. కాకపోతే, నిర్మాతలు థియేటర్ వసూళ్ల నుంచి లాభాలు చూడకపోయినా... శాటిలైట్, డిజిటల్ రైట్స్ ద్వారా బాగానే వెనకేసుకొనే చాన్సు ఉంది. ఆ రైట్స్ ఇంకా అమ్మలేదు. వాటి ద్వారా మంచి మొత్తమే వస్తుంది. దాదాపు నాలుగు కోట్లకి ఈ సినిమా థియేట్రికల్ రైట్స్ అమ్మారు. అంతే మొత్తంలో కలెక్షన్లు వచ్చాయి. విశ్వక్ సేన్‌కి హీరోగా వరుసగా ఇది మూడో యావరేజ్ విజయం. ఇంతకు ముందు ఈ నగరానికి ఏమైంది, ఫలక్‌నుమా దాస్



కూడా అలానే ఓకే అనిపించుకున్నాయి.

## మహానటి హీరో ఖాతాలో

ఈ మూవీతో పాటు వచ్చిన రాహు సినిమా మంచి థ్రిల్లర్‌గా రివ్యూలు తెచ్చుకున్నా కలెక్షన్లను సాధించలేదు. కనులు కనులను దోచాయంటే అనే సినిమాది కూడా సేమ్ సీన్. మహానటి ఫేమ్ దుల్కర్ నటించిన కనులు కనులను దోచాయంటే సూపర్‌గా ఉంది. ఒక మంచి థ్రిల్లర్ అది. కానీ బాడ్ సీజన్‌లో రిలీజ్ కావడం, పబ్లిసిటీ సరిగా లేకపోవడం, టైటిల్ మిస్ లీడింగ్‌గా ఉండి ... ఈ మూవీకి బాడ్ చేశాయి.

మొత్తమ్మీద ఫిబ్రవరి నెల పెద్ద జోష్ తీసుకు రాలేదు. భీష్మ, హిట్ సినిమాలు మాత్రమే వసూళ్లను చూడగలిగాయి.





UNDAVALLI
CONSTRUCTIONS

# PAY 10% NOW

# 0% INTEREST TILL POSSESSION

668 LUXURY APARTMENTS

~~2 Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS

APRERA APPROVED



## JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports






Design By CREATIVE ETHICS.COM +919032932953(INDIA)

SRIVALLI
PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

## on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io